తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం




సంపుటి :02, సంచిక :293 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, శుక్రవారం జనవరి 31, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur

## మహాత్ముడికి గవర్నర్ జిష్ణుదేవ్, సిఎం రేవంత్ నివాళి



హైదరాబాద్,జనవరి 30(తెలుగు వెలుగు): జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా పలువురు ప్రముఖులు నివాళి అర్పించారు. గ్రామస్థాయి నుంచి రాజధాని వరకు బాపూకు నివాళి అర్పించారు. ఈ క్రమంలో హైదరాబాద్ బాపుఘాట్ లో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు ,పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి,డీజీపీ జితేందర్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి,పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, ఉన్నతాధికారులు నివాళులు అర్పించారు. బాపూఘాట్ చేరుకున్న వీరంతా బాపూ విగ్రహం వద్ద పూలు అర్పించి నివాళి అర్పించారు. సర్వమత ప్రార్ధనలు సాగాయి. దేశం కోసం ప్రాణాలు అర్పించిన పలువురు ప్రముఖుల త్యాగాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.



## జాతిపితకు రాష్ట్రపతి, ప్రధాని నివాళి

- రాజ్‌ఘాట్ వద్ద పుష్పాంజలి ఘటించిన నేతలు

**న్యూఢిల్లీ, జనవరి 30(తెలుగు వెలుగు):** జాతిపిత, స్వాతంత్ర్య సమరయోధుడు మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా జాతి యావత్తూ నివాళి అర్పించింది.ఢిల్లీలోని రాజ్‌ఘాట్ వద్ద ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ నివాళులర్పించారు. వారు బాపూజీ సమాధి వద్ద పుష్పాంజలి ఘటించారు. పలువురు కేంద్ర మంత్రులు సైతం నేడు గాంధీజికి నివాళులర్పించారు. స్పీకర్ ఓం బిర్లా సైతం నివాళి అర్పించారు. దేశవ్యాప్తంగా జాతిపితకు నివాళి అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లి కార్జున ఖర్గేలు కూడా జాతిపితకు ఘనంగా నివాళి అర్పించారు. వీరంతా మహాత్ముడికి నివాళి అర్పించారు. పలు రాష్ట్రాల్లో ఆయా ముఖ్యమంత్రులు, మంత్రులు నివాళి అర్పించారు.



## హిమాచల్‌తో విద్యుత్ ఒప్పందాలు

**న్యూఢిల్లీ,జనవరి 30(తెలుగు వెలుగు):** రాష్ట్ర విద్యుత్ సామర్థ్యాన్ని పెంపొందించడంలో తెలంగాణ ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. డిప్యూటీ సీఎం, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క సూచనలతో రాష్ట్ర అధికారుల ప్రయత్నాలు ఫలించాయి. హిమాచల్ ప్రభుత్వం బూట్ విధానంలో 22 హైడ్రో ఎలక్ట్రికల్ ప్రాజెక్టులపై ప్రతిపాదనలు ఆహ్వానించగా.. తెలంగాణ విద్యుత్‌శాఖ అధికారుల బృందం ఆయా ప్రతిపాదనలపై అధ్యయనం చేసి.. 100 మెగావాట్లకు పైబడిన సామర్థ్యం గల ప్రాజెక్టులపై ఆసక్తిని వ్యక్తం చేసింది. హిమాచల్ సీఎం సుఖ్వీందర్‌సింగ్ సఖుతో గురువారం దిల్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమావేశమయ్యారు. ఈ భేటీలో ఇరు రాష్ట్రాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. 400 మెగావాట్ల సెలీ హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు ప్రాంతాలను పరిశీలించారు. వాటికి సంబంధించిన ముసాయిదాను పంపించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హిమాచల్ ప్రదేశ్ సీఎంకు విజ్ఞప్తి చేశారు. ఈ ఒప్పందంపై తెలంగాణ ప్రభుత్వం తగిన పరిశీలన చేసి త్వరితగతిన ఎంవోయూపై సంతకం చేసే విధంగా చర్యలు చేపడుతుందని భట్టి విక్రమార్క తెలిపారు.

## ఉపాధి పనుల్లో అపశృతి

- బండరాళ్లు పడి తల్లీ కూతుళ్ల మృతి
- ఘటనపై మంత్రి పొన్నం ప్రభాకర్ దిగ్భ్రాంతి



**సిద్దిపేట,30(తెలుగు వెలుగు):** ఉపాధి హామీ పనులు చేస్తుండగా బండరాళ్లు పడి ఇద్దరు కూలీలు మృతి చెందిన ఘటన అక్కన్నపేట మండలంలో గురువారం చోటుచేసుకుంది. సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం గోవర్ధనగిరి గ్రామంలోని గుట్ట వద్ద ఉపాధి హామీ పనులు చేస్తున్న క్రమంలో బండరాళు కూలి కందారపు సరోజన (50), తన కూతురు అన్నాజి మమత (35)లపై పడడంతో కుప్పకూలి అక్కడికక్కడే మృతి చెందారు. ఐదుగురికి పలు గాయాలయ్యాయి. రోజువారీ గానే ఉపాధి హామీ పనులకు వెళ్లి పనులు చేస్తున్న క్రమంలో ఒక్కసారిగా కింద ఉన్న మట్టి కదిలి బండరాళ్లు మీద పడడంతో ఇద్దరు కూలీలు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. వారితో పాటు పనిచేస్తున్న ఐదుగురు కూలీలకు గాయాలు కావడంతో గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న ఏసీపీ వాసాల సతీష్, సీఐ కొంద్ర శ్రీనివాస్, అక్కన్నపేట ఎస్సై విజయభాస్కర్ ఘటన స్థలానికి చేరుకొని మృతి చెందిన ఇద్దరిని పోస్టుమార్టం నిమిత్తం హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఉపాధి హామీ పనులు జరుగుతున్న క్రమంలో పని ప్రదేశాన్ని ప్రమాద పరిస్థితుల్లో ఉందో లేదో అని గమనించకుండా

వివరాలు 2లో

## ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో ఇద్దరికి బెయిల్ మంజూరు




## కుంభమేళాలో మరోమారు అగ్నిప్రమాదం

సెక్టార్-22 వద్ద మంటలు చెలరేగి టెంట్లు దగ్ధం



**లక్నో,జనవరి 30(తెలుగు వెలుగు):** ప్రయాగ్‌రాజ్‌లో తొక్కిసలాట జరిగిన మరుసటి రోజే భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమమైన మహాకుంభమేళాలో అగ్ని ప్రమాదం జరగడం ఇది రెండోసారి. జనవరి 19న తొలి అగ్నిప్రమాదం జరిగింది. తాజాగా, గురువారం సెక్టార్-22 ప్రాంతంలో మంటలు చెలరేగి ఇప్పటికే అనేక టెంట్లు దగ్ధమయ్యాయి. అగ్నిమాపక దళం సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నిస్తోంది. సీనియర్ అధికారులు కూడా ఘటనా స్థలానికి చేరుకున్నారు. మంటలు చెలరేగిన స్థలంలో ఎవరూ లేకపోవడంతో ప్రాణ నష్టం జరిగినట్లు సమాచారం లేదు. అయితే, అగ్ని ప్రమాదానికి కారణాలేమిటో ఇంకా తెలియాల్సి ఉంది. కాగా, మౌని అమావాస్య సందర్భంగా బుధవారం తొక్కిసలాట జరిగింది. ఈ విషాధ ఘటనలో 30 మంది మరణించినట్లు ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం ధృవీకరించింది. వాస్తవానికి 40 మందికి పైగా ప్రాణాలు కోల్పోయినట్లు అనధికారిక సమాచారం. జనవరి 19న జరిగిన కూడా అగ్ని ప్రమాదం జరిగి సుమారు18 టెంట్లు దగ్ధమయ్యాయి. మొత్తంగా మహాకుంభమేళా ప్రారంభైన నాటి నుంచి మూడు అవాంఛనీయ ఘటనలు జరిగాయి. వీటిలో తొక్కిసలాటే అత్యంత విషాదకర ఘటన.మహాకుంభమేళాలో మరోసారి అగ్నిప్రమాదం జరిగింది.

## పంజాబ్ సిఎం నివాసం వద్ద పోలీసుల మొహరింపు

- ఢిల్లీ సీఎం ఆతిశీ 'ఎక్స్' వేదికగా వెల్లడి






## అభివృద్ధికి నిధులు అడిగితే అరెస్టు చేస్తారా : హరీశ్‌రావు

**హైదరాబాద్,30(తెలుగు వెలుగు):** జీహెచ్‌ఎంసీ బీఆర్ఎస్ కార్పొరేటర్ల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. హైదరాబాద్ నగర అభివృద్ధి కోసం నిధులు ఇవ్వాలని అడిగితే అరెస్టులు చేస్తారా? అని కాంగ్రెస్ సర్కార్‌పై మండిపడ్డారు. రాష్ట్రానికి గుండె కాయ లాంటి హైదరాబాద్ నగరాన్ని నిర్లక్ష్యం చేస్తున్న మీ వైఖరిని నిలదీస్తే మార్షల్స్‌తో కార్పొరేటర్లను బడ్జెట్ కౌన్సిల్ నుంచి బయటికి పంపిస్తారా? అని రేవంత్ సర్కార్‌పై హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. బడ్జెట్ మీద ఎలాంటి చర్చ లేకుండానే అమోదిస్తున్నట్లు ప్రకటించడం అప్రజా స్వామికం. మీ నిరంకుశ వైఖరికి ఇది మరో నిదర్శనం. ప్రజల తరుపున ప్రశ్నించే ప్రజాప్రతినిధుల గొంతు నొక్కాలని చూస్తే సహించేది లేదు. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## నేటి నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

- ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ముర్ము ప్రసంగం
- సమావేశాలపై ప్రభుత్వం అఖిలపక్ష భేటీ నిర్వహణ
- విపక్షాలకు వక్ఫ్ తదితర బిల్లుల జాబితా అందచేత



**న్యూఢిల్లీ,జనవరి 30(తెలుగు వెలుగు):** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు శుక్రవారం నుంచి ప్రా రంభం కానున్నాయి.తొలిరోజు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తారు. తరవాత సభలు వాయిదా పడతాయి. ఫిబ్రవరి1న నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశ పెడతారు. ఈ నేపథ్యంలోనే గురువారం అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో జరిగిన ఈ భేటీలో కేంద్రమంత్రులు, పలు పార్టీల ఎంపీలు హాజరయ్యారు.

వివరాలు 2లో

# పంజాబ్ సీఎం నివాసం వద్ద పోలీసుల మొహరింపు

**- ఢిల్లీ సీఎం ఆతిశీ 'ఎక్స్' వేదికగా వెల్లడి**



**న్యూఢిల్లీ,జనవరి 30(తెలుగు వెలుగు):** దేశ రాజధాని ఢిల్లీలోని పంజాబ్ (ముఖ్యమంత్రి భగవంత్‌మాన్ సింగ్ నివాసం వద్ద పోలీసు బలగాలు మోహరించారని ఆమ్ ఆద్మీ పార్టీ పేర్కొంది. ఆయన ఇంట్లో సోదాలు నిర్వహించేందుకు వచ్చారంటూ ఆరోపించింది. ఈ మేరకు ఢిల్లీ సీఎం ఆతిశీ 'ఎక్స్' (ట్విటర్) వేదికగా వెల్లడించారు. ' ముఖ్యమంత్రి నివాసంలో పోలీసులు సోదాలు నిర్వహించేందుకు వచ్చారు. కానీ, భాజపా చేసిన తప్పు లను, ఆ నేతలను మాత్రం పట్టించుకోవడం లేదు. పట్టపగలే ఆ భాజపా నేతలు డబ్బు, పాదరక్షలు ఇలా వస్తువులను ప్రజలకు పంచేందుకు వెళుతున్నారు. అయినప్పటికీ ప్రజలు ఎన్నుకున్న నాయకుడి ఇంటి పైకి రైడ్ చేసేందుకు వచ్చారు' అని ఆతిశీ ఆరోపించారు. పోలీసుల మోహరింపులపై స్పందించిన ఆప్ నేతలు.. భాజపాపై తీవ్ర విమర్శలు చేస్తున్నారు. త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. మరోవైపు.. ఈ ఆరోపణలపై ఢిల్లీ పోలీసులు స్పందించారు. తాము సీఎం నివాసంలో ఎలాంటి సోదాలు నిర్వహించలేదన్నారు. సి-విజిల్ పోర్టల్‌లో వచ్చిన ఫిర్యాదుపై దర్యాప్తు కోసం రిటర్నింగ్ ఆఫీసర్ నేతృత్వంలోని పోలీసు బృందం పంజాబ్ సీఎం నివాసానికి రావాల్సి వచ్చిందని పోలీసు ఉన్నతాధికారి ఒకరు స్పష్టం చేశారు. అయితే.. అక్కడున్న భద్రతా సిబ్బంది పోలీసుల బృందాన్ని దర్యాప్తు చేసేందుకు అనుమతించలేదని తెలిపారు.

# ఉపాధి పనుల్లో అపశ్రుతి

(మొదటి పేజీ తరువాయి)

ఫీల్ అసిస్టెంట్ వెంకటస్వామి పని చేయించడాన్ని స్థానికులు ఆయన పనితీరును తప్పు పట్టారు. ఉన్నతాధికారులు కూడా జరుగుతున్న పనిని పర్యవేక్షించకపోవడం వల్లనే ఈ ఘోర ప్రమాదానికి దారితీసిందని నాయకులు, గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇద్దరు ఉపాధి హామీ కూలీలు మరణించడం పట్ల రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ఘటనకు సంబంధించిన కారణాలపై జిల్లా కలెక్టర్ మను చౌదరితో మాట్లాడినట్టు వెల్లడించారు. ఉపాధి హామీలో ఇద్దరి మరణానికి కారణమైన ఘటనపై జిల్లా అధికారులతో విచారణకు ఆదేశించి తీవ్రంగా గాయపడిన మరో ఇద్దరికి నాణ్యమైన వైద్యం అందించాలని సూచించారు. మరణించిన, గాయపడిన ఉపాధి హామీ కూలీల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి భరోసా కల్పించారు. అనంతరం కేంద్ర మంత్రి బండి సంజయ్ ఘటనపై కలెక్టర్ మను చౌదరితో చరవాణిలో మాట్లాడి గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని, మృతి చెందిన ఇద్దరికీ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.

# జిహెచ్ఎంసిలో కాంగ్రెస్ జెండా ఎగురేస్తాం

**- పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్**

**హైదరాబాద్,జనవరి 30(తెలుగు వెలుగు):** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. కులగణన నివేదికపై ఫిబ్రవరి 5న కేబినెట్ సబ్ కమిటీ సమావేశం నిర్వహిస్తా మన్నారు. గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మహేశ్‌కుమార్ గౌడ్ మాట్లాడారు. రిజర్వేషన్ల పెంపు తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు ఉంటాయని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యా ప్తంగా పలు చోట్ల సంక్షేమ పథకాలు అమలు కావడం లేదనే అంశంపై స్పందించిన ఆయన.. క్షేత్రస్థాయిలో కొంతమంది అధికారుల వైఫల్యం కారణంగానే కొంతమేరకు పథకాలు లబ్దిదారులకు అందడం లేదన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థుల జాబితాను పార్టీ అధిష్ఠానం వద్దకు పంపించామని తెలిపారు.



# ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో ఇద్దరికి బెయిల్ మంజూరు

**హైదరాబాద్,జనవరి 30(తెలుగు వెలుగు):**రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇద్దరికి బెయిల్ మంజూరు అయ్యింది. ఈ కేసులో కీలక నిందితులుగా ఉన్న టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్ రావు, అడిషనల్ ఎస్పీ భుజంగరావుకు తెలంగాణ హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. లక్ష రూపాయలతో కూడిన 2 షూరిటీలూ సమర్పించాలని న్యాయస్థానం షరతు విధించింది. అలాగే వ్యక్తిగతమైన పాస్ పోర్టులు సమర్పించాలని ఇద్దరికీ ధర్మాసనం ఆదేశించింది. ఈ కేసులో పోలీసుల దర్యాప్తునకు సహకరించాలని, ఎక్కడా కూడా సాక్షులను ప్రభావితం చేయవద్దని భుజంగరావు, రాధాకిషన్ రావుకు తెలంగాణ హైకోర్టు పేర్కొంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో భుజంగరావు ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను ఆధారంగా చేసుకుని చాలా కీలకమైన అంశాలు బయటపడ్డ విషయం తెలిసిందే. ఎన్నికల సమయంలో రాజకీయ నేతల ఫోన్లు ట్యాపింగ్ చేయడంలో టాస్క్‌ఫోర్స్ డీసీపీ రాధాకిషన్ రావు పాత్ర ఉందని దర్యాప్తు అధికారులు నిర్ధారించారు. నాంపల్లి కోర్టు వీరి బెయిల్ పిటిషన్‌ను రెండు సార్లు తిరస్కరించింది. దీంతో తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు ఇద్దరు. ఈ కేసులో పదినెలలకు పైగా జైలులో ఉన్నామని, అనారోగ్య పరిస్థితుల దృష్ట్యా బెయిల్ మంజూరు చేయాలని ఇరువురు హైకోర్టును కోరారు. వారి ఆరోగ్య పరిస్థితిని పరిగణలోకి తీసుకున్న న్యాయస్థానం ఇద్దరికీ బెయిల్ మంజూరు చేసింది. అలాగే ఈకేసులో ఇంకా విచారణ సాగుతోందని, ఎక్కడా కూడా సాక్షులను ప్రభావితం చేయవద్దని, దర్యాప్తు అధికారులను కూడా ప్రభావితం చేసేలా ప్రయత్నిస్తే చర్యలు తప్పవని తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది. విదేశాలకు పారిపోయేందుకు అవకాశం ఉందని పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనలు వినిపించడంతో వారి వ్యక్తిగతమైన పాస్ట్‌పోర్టులను సమర్పించాలని ఆదేశించింది. పోలీసులు ఎప్పుడు పిలిచినా వ్యక్తిగ తంగా విచారణకు హాజరుకావాలని భుజంగరావు, రాధాకిషన్ రావుకు ఆదేశాలు జారీచేసింది. ఇప్పటికే అనారోగ్య కారణాలతో రాధాకిషన్‌రావు ముందస్తు బెయిల్‌పై ఉన్నారు. ప్రస్తుతం హైకోర్ట్ బెయిల్ మంజూరు చేయడంతో భుజంగరావు రేపు (శనివారం) ఉదయం బెయిల్‌పై విడుదలయ్యే అవకాశం ఉంది.



# కాంగ్రెస్ పాలనలో తెలంగాణ వందేళ్లు వెనక్కి

**- మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ కవిత ఆరోపణలు**

**నిజామాబాద్,జనవరి 30(తెలుగు వెలుగు):** కాంగ్రెస్ పాలనతో తెలంగాణ వందేళ్లు వెనక్కి వెళ్లే దుస్థితి ఏర్పడిందని బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. రేవంత్ పాలనతో రాష్ట్రంలో భయంకర రోజులు వచ్చాయన్నారు. నిజామాబాద్ జిల్లాలో ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడారు. అర్థిక పరిస్థితి తెలిసీ తెలియక హామీలిచ్చామని స్వయంగా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. 130 ఏళ్ల చరిత్ర ఉన్నదని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ ప్రజలను నిలువునా మోసం చేస్తుంది. చేతిలో ఎర్రబుక్కు పట్టికొని దేశమంతా తిరిగే రాహుల్ గాంధీ తెలంగాణ పరిస్థితులపై ఎందుకు మాట్లాడడం లేదు..? అన్ని రంగాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది అని కవిత మండిపడ్డారు. అబద్దాలతో సీఎం రేవంత్ రెడ్డి కాలం వెళ్లదీస్తున్నారు. అబద్ధం అద్దం ముందు నిలబడితే రేవంత్ రెడ్డి బొమ్మ కనబడుతుంది. గ్రామ సభల్లో ప్రజలు ప్రభుత్వంపై తిరుగుబాటు చేశారు. రైతు భరోసా, రేషన్ కార్డులు ఎవరికి ఇస్తున్నారో అర్థంకాని పరిస్థితి ఏర్పడింది. సచివాలయంలో ఏసీ గదుల్లో కూర్చొని తయారు చేసిన లబ్దిదారుల జాబితాను గ్రామాల్లోకి తీసుకొచ్చి చదువుతున్నారు.



ప్రజలు, బీఆర్‌ఎస్ కార్యకర్తలు అధికారులను నిలదీస్తే అది తుది జాబితా కాదని మాటమారుస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ తమ కార్యకర్తలకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, రేషన్ కార్డులు ఇచ్చే ఆలోచనతో ఉంది. తాము చెప్పినవాళ్ళకే పథకాలు వస్తాయని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రకటనలు చేస్తున్నారని కవిత పేర్కొన్నారు. ప్రజలను మభ్యపెట్టి ఎక్కువకాలం పరిపాలించలేరు. అలవిగాని హామీలిచ్చి ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసింది. యూరియా కోసం రైతులు మళ్లీ లైన్లు కట్టే పరిస్థితి వచ్చింది. కరెంటు ఎప్పుడొస్తుందా ఎప్పుడు పోతుందా అనే తెలియని దుస్థితి ఏర్పడింది. చెరువులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. కాళేశ్వరం ప్యాకేజీ 21 పనులు పూర్తి చేయలేని చేతగాని ప్రభుత్వం అని కవిత ధ్వజమెత్తారు. పెన్షన్ మొత్తాన్ని పెంచకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది. కేసీఆర్ హయాంలో ఇచ్చిన పెన్షన్లే ఇంకా ఇస్తున్నారు. పెన్షన్ మొత్తాన్ని పెంచడంపై ప్రజలు ప్రశ్నిస్తున్నారు. 18 ఏళ్లు నిండిన ఆడపిల్లలకు స్కూటీలు ఏమైయ్యాయి..? తెలంగాణను ఆంధ్రలో కలిసి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు కూడా అదే ఒరవడిని కొనసాగిస్తోంది. కాంగ్రెస్ చరిత్ర మొత్తం మోసాల చరిత్ర, దగా చరిత్ర. కేసీఆర్ అర్హులైన అందరికీ పారదర్శకంగా పథకాలను అందించారు. కేసీఆర్ హయాంలో నేరుగా లబ్దిదారులకే కోట్లాది రూపాయలు వెళ్లాయి. కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నదేమీ లేదు. బీఆర్‌ఎస్ హయాంలో మంజూరు చేసిన పనులను తామే చేశామని చెప్పడమే తప్పా ప్రభుత్వం చేస్తున్నదేమీ లేదు. ఎల్లారెడ్డి పాఠశాలలో విషాహారం తిని విద్యార్థులు అస్వస్థతకు గురికావడం బాధాకరం. కేసీఆర్ పెట్టిన గురుకులాలను కూడా నడపడం కాంగ్రెస్ ప్రభుత్వానికి చేతకావడం లేదు. పసుపు పంటకు కనీస మద్ధతు ధర ప్రకటించడానికి బీజేపీ తక్షణమే చర్యలు తీసుకోవాలి అని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు.

# విద్యాసంస్థల్లో దివ్యాంగులకు 5 శాతం రిజర్వేషన్లు

**హైదరాబాద్,జనవరి 30(తెలుగు వెలుగు):** రాష్ట్రంలోని ప్రభుత్వ, ఎయిడెడ్ ఉన్నత విద్యాసంస్థల్లో దివ్యాంగులకు 5 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అదనంగా, ఆయా వర్గాల విద్యార్థుల ప్రవేశాలకు గరిష్ట వయోపరిమితిలో 5 సంవత్సరాల మినహాయింపు అందజేశారు. దివ్యాంగుల హక్కుల చట్ట నిబంధనల ప్రకారం, ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా ఈ ఉత్తర్వులను విడుదల చేశారు. ఐజీతీజీ ంణణజీసలిజీ : సైలెంట్ గా సెట్ చేస్తున్న కాజల్ అగర్వాల్.. లైనప్ మాములుగా లేదుదివ్యాంగులను మొత్తం ఐదు కేటగిరీలుగా విభజించి, ప్రతి వైకల్యానికి ప్రత్యేక రిజర్వేషన్ అమలు చేయనున్నారు

# సికింద్రాబాద్‌లో గంజాయి చాక్లెట్ల పట్టివేత

**హైదరాబాద్,జనవరి 30(తెలుగు వెలుగు):** సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ సమీపంలో 24 కిలోల గంజాయి చాక్లెట్లను ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు గురువారం స్వాధీనం చేసుకున్నారు. రాజస్థాన్ నుంచి కూకట్‌పల్లికి తరలిస్తుండగా వీటిని పట్టుకున్నామని, ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన గోర్ సాహోను అదుపులోకి తీసుకున్నట్టు అధికారులు తెలిపారు. విద్యార్థుల హాస్టళ్లు ఎక్కువగా ఉండే కూకట్‌పల్లి ప్రాంతంలోని ఓ టీ స్టాల్‌లో ఈ ముఠా గంజాయి చా÷-లకెట్లు విక్రయిస్తు?న్నట్టు ఎక్సైజ్ అధికారులు గుర్తించారు. స్వాధీనం చేసుకున్న వాటి విలువ రూ.2లక్షల వరకు ఉంటుందని అంచనా.

# నేటి నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

(మొదటి పేజీ తరువాయి)

ఈసందర్భంగా పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే బిల్లుల జాబితాను కేంద్రం అఖిలపక్షానికి అందించింది. ఇందులో వక్ఫ్ సవరణ బిల్లు కూడా ఉంది. బడ్జెట్ సమావేశాల్లోనే వక్ఫ్ సవరణ బిల్లును పార్లమెంట్‌కు తీసుకురానున్నట్లు కేంద్రం తెలిపింది. దీంతోపాటు మొత్తం 16 బిల్లులను సభల్లో ప్రవేశపెట్టనున్నట్లు వెల్లడించింది. ఆ జాబితాను అఖిలపక్షం ముందు ఉంచింది. వక్ఫ్ చట్ట సవరణపై గతంలో కేంద్రం జేపీసీని ఏర్పాటుచేసిన సంగతి తెలిసిందే. వక్ఫ్ చట్టంలో మార్పుల పరిశీలన కోసం ఏర్పాటుచేసిన పార్లమెంటరీ సంయుక్త కమిటీ ఇటీవల సవరణ బిల్లును ఆమోదించిన సంగతి తెలిసిందే. విపక్ష ఎంపీలు సహా ఇతరులు మొత్తంగా 44 మార్పులు సూచించగా.. 14 సవరణలను కమిటీ ఆమోదించింది. దానికి సంబంధించిన తుది నివేదికను సిద్ధం చేసి.. తాజాగా లోక్‌సభ స్పీకర్‌కు అందించింది. వక్ఫ్ ఆస్తుల నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని తీసుకురావడమే ఈ బిల్లు ముఖ్య ఉద్దేశమని కేంద్రం చెబుతోంది. అయితే, ఈ సవరణలపై విపక్షాలు అసమ్మతి తెలిపాయి. ముస్లింలకు రాజ్యాంగపరంగా ఉన్న హక్కులపై దాడికే ఈ బిల్లును తెచ్చారని, వక్ఫ్‌బోర్డుల పనితీరులో జోక్యం చేసుకోవడమే ప్రభుత్వం అసలు ఉద్దేశమని విపక్ష సభ్యులు ఆరోపించాయి. కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి బీజేపీ నుంచి జేపీ నడ్డా, కిరణ్ రిజిజు, అర్జున్ రామ్ మేఘ్వాల్ తదితరులు హాజరయ్యారు. కాంగ్రెస్ నుంచి ఎంపీ జైరామ్ రమేశ్, గౌరవ్ గగోయ్ సహా ప్రతిపక్ష ఇండియా కూటమిలోని పార్టీలకు చెందిన పలువురు ఎంపీలు హాజరయ్యారు. సభ సజావుగా సాగడంతో పాటు ముఖ్యమైన అంశాలపై భేటీలో చర్చించారు. పార్లమెంట్ సమావేశాలు రెండు విడుతల్లో జరుగనున్న విషయం తెలిసిందే. తొలి విడత సమావేశాలు 31 నుంచి మొదలై.. ఫిబ్రవరి 13 వరకు కొనసాగుతాయి. ఇక రెండో విడుత సమావేశాలు మార్చి 10న మొదలై.. ఏప్రిల్ 4 వరకు కొనసాగుతాయి. తొలిరోజు శుక్రవారం పార్లమెంట్ ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తారు. రాష్ట్రపతి ప్రసంగం అయిన అరగంట తర్వాత.. రాజ్యసభ కార్యకలాపాలు మొదలవుతాయి.

# పాఠశాల విద్యలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం

- **పూర్తిస్థాయిలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ వినియోగం**
- **బెంగళూరు ఎక్ స్టెప్ -ఫౌండేషన్‌ను సందర్శించిన అధికార బృందం**

**హైదరాబాద్,జనవరి 30(తెలుగు వెలుగు):** ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ను పూర్తి స్థాయిలో ఉపయోగించడం ద్వారా రాష్ట్రంలో పాఠశాల విద్యలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టనున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో పాఠశాల విద్యను మరింత నాణ్యతా ప్రమాణాలతో అందించడానికి గాను ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్, డిజిటల్ ఇనీషియేటివ్స్ లను పాఠశాల విద్యశాఖ పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని నిర్ణయించింది. విద్యార్థులలో మరింత మెరుగైన అభ్యాస పద్దతులను, సాంకేతిక ప్రమాణాలను పెంపొందించడం లాంటి వినూత్న కార్యక్రమాలను ప్రవేశ పెట్టనున్నారు. దీనిలో భాగంగా, బెంగుళూరు కేంద్రంగా పనిచేస్తున్న ఎక్ స్టెప్ -ఫౌండేషన్ ను రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి డా. యోగితా రాణా నేతృత్వంలో ఉన్నతస్థాయి ప్రతినిధి బృందం గురువారం సందర్శించింది. ఈ ప్రతినిధి బృందంలో రాష్ట్ర ఇంటర్మీడియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ కృష్ణ ఆదిత్య, పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ ఈవీ నర్సింహా రెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్లు ఉమా హారతి, గరిమ తదితరులున్నారు. విద్యా రంగంలో డిజిటల్ పద్ధతులను ప్రవేశపెట్టడం ద్వారా విద్యార్థులలో విద్యా పరమైన నాణ్యతా ప్రమాణాలను పెంపొందించడంలో ఎక్ స్టెప్- ఫౌండేషన్ అగ్రగామిగా ఉంది. ఎక్ స్టెప్- ఫౌండేషన్ విజనరీ టెక్నోక్రాట్, ఫిలాంత్రపిస్ట్, ఇన్ఫోసిస్ కో-ఫౌండర్ అయినా నందన్ నీలేకని ఈ ఎక్ స్టెప్-ఫౌండేషన్ కు కో-ఫౌండర్ గానూ ఉన్నారు. విద్యా, వైద్యం, వ్యవసాయ రంగాల్లో డిజిటల్ పద్దతులను ప్రవేశపెట్టి మరింత మెరుగైన సేవలను అందించడానికి ఈ ఎక్ స్టెప్- ఫౌండేషన్ ప్రారంభించారు. ఈ ఫౌండేషన్ ఇప్పటికే గుజరాత్, కర్ణాటక, ఒడిస్సా, పంజాబ్, తమిళనాడు రాష్ట్రాలలో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలతో కలసి పనిచేస్తోంది. గురువారం నాడు, బెంగుళూర్ లో ఎక్ స్టెప్- ఫౌండేషన్ ప్రతినిధులతో కలసి తెలంగాణా విద్యా శాఖ ప్రతినిధి బృందం విద్యారంగంలో చేపట్టాల్సిన పలు ఇన్షియేటివ్ లపై చర్చించింది. ఫౌండషనల్ లిటరసీ, న్యూమెరసీ ప్రాథమిక విద్యా స్థాయిలో ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్ ఆధారిత డిజిటల్ పద్ధతుల ద్వారా ప్రాథమిక స్థాయిలో రాయడం, చదవడం, సంఖ్యా పరమైన విజ్ఞానాన్ని పెంపొందించుకోవడం. ఉపాధ్యాయులలో వృత్తిపరమైన ప్రమాణాలను పెంపొందించడం , పాఠశాల గదుల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్ధవంతంగా ఉపయోగించడానికి ఉపాధ్యాయులకు డిజిటల్ పద్దతులపై పూర్తి స్థాయిలో శిక్షణ అందించడం వంటి విషయల్లో వీటిని ఉపయోగిస్తారు. ఎక్ స్టెప్ -ఫౌండేషన్ ను సందర్శించిన, రాష్ట్ర విద్యా శాఖ ప్రతినిధి బృందం 2024 లో కేరళను సందర్శించి అక్కడి విద్యా రంగంలో చేపట్టిన ఆధునిక పద్దతులను పరిశీలించింది. కేరళ ప్రభుత్వం కూడా తన రాష్ట్ర విద్యాశాఖలో ఏ.ఐ టూల్స్ లను పూర్తిస్థాయిలో వినియోగించుకొని మెరుగైన విద్యా ప్రమాణాలను సాధించిందని ఈ బృందం పరిశీలనలో గుర్తించింది. ఎక్ స్టెప్ -ఫౌండేషన్ భాగస్వామ్యంతో ఈ ఏ.ఐ ఆధారిత విద్యను ప్రవేశ పెట్టడానికి తెలంగాణ సమగ్ర ప్రణాళికను రూపొందిస్తోంది. డిజిటల్ ఇనిషియేటివ్స్, ప్రాథమిక స్థాయిలో అభ్యసన నైపుణ్యాల పెంపు, విద్యార్థులు, ఉపాధ్యాయులకు స్నేహపూర్వక అభ్యసన పద్ధతుల్లో సహాయం అందించడం రంగాల్లో ఈ ప్రణాళిక ను రూపొందిస్తున్నారు.

# కాంగ్రెస్ పాలన తీరు మార్చుకోవాలి...

**● కాంగ్రెస్ పాలన తెలంగాణను డ్యామేజ్ చేసే విధంగా ఉంది: చింతా ప్రభాకర్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే సంగారెడ్డి**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** బిఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన బీఆర్ఎస్ శ్రేణులు...రాష్ట్రంలో 420 కాంగ్రెస్ పాలన మోసాలపై సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ 420 హామీలతో కూడిన వినతి పత్రాన్ని బిఆర్ఎస్ శ్రేణులు తో కలిసి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సమర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ ... అమలు గాని 6గ్యారెంటీలు 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఆ ఆరు గ్యారెంటీలను 420 హామీలను ఎగ్గొట్టి ప్రయత్నం చేస్తుంది.కాంగ్రెస్ పార్టీ చాలా తెలివిగా అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తుంది.మొన్న జరిగిన నాలుగు గ్యారంటీ పథకాల అమలు చేస్తామని చెప్పి.. నియోజకవర్గంలో 86 గ్రామాలు ఉంటే నాలుగు గ్రామాల్లో కూడా పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేయని పరిస్థితుల్లో కాంగ్రెస్



పాలన ఉంది.అమలు గాని హామీలు ఇచ్చి రోజుకో అబద్ధం ఆడుతూ.. ఏతుల రేవంత్ రెడ్డి గా సీఎం రేవంత్ రెడ్డి పేరుపొందుతున్నాడు.రాష్ట్రంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలి , లేని పక్షాన బిఆర్ఎస్ పార్టీ తరపున ఉద్యమిస్తామని హెచ్చరిస్తున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వానికి సద్బుద్ధి , మంచి ఆలోచనతో పేదలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆ మహాత్మా గాంధీకి వినతి పత్రం సమర్పించాం.కాంగ్రెస్ పాలన తీరు మార్చుకోవాలి... కాంగ్రెస్ పాలన తెలంగాణ ను డ్యామేజ్



చేసే విధంగా ఉంది.కార్యక్రమంలో మాజీ సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి, టియన్జియోస్ మాజీ అధ్యక్షులు మామిళ్ళ రాజేందర్, పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు, కార్యదర్శి నర్సింలు, మందుల వరలక్ష్మి, డాక్టర్ శ్రీహరి, కొండల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు చక్రపాణి ,మధుసూదన్ రెడ్డి, వివిధ మండలాల మాజీ సర్పంచులు,మాజీ కౌన్సిలర్లు, %దీ=ూం% నేతలు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సదాశివపేటలోని జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** జాతిపిత మహాత్మాగాంధీ గారికి.. శిరస్సు వంచి పాదాభివందనాలు.. మహాత్మా గాంధీ వర్ధంతి లిసందర్భంగా జాతిపిత మహాత్మా గాంధీ గారి విగ్రహనికి పూలమాలవేసి సంగారెడ్డి శాసనసభ్యులు గౌరవ శ్రీ చింత ప్రభాకర్ గారు నివాళులర్పించారుఓ మహాత్మా... ఈ అసమర్థ ప్రభుత్వం కళ్లు తెరిపించు..ఈ దద్దమ్మ కాంగ్రెస్ కు దారి చూపించు..ఈ చేతకాని సర్కారుకు బుద్ధి ప్రసాదించు..ఈ అసమర్థ ముఖ్యమంత్రికి జ్ఞానోదయం కలిగించు..ఓ మహాత్మా...మీ అడుగుజాడల్లో స్వరాష్ట్రాన్ని సాధించి, మీ ఆశయాలే స్ఫూర్తిగా బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణను ప్రగతిపథంలో నడిపించాం.. సబ్బండ వర్ణాల సంక్షేమమే లక్ష్యంగా ఎన్నో విప్లవాత్మక పథకాలకు శ్రీకారం చుట్టాం.. తెలంగాణ రాష్ట్ర ముఖచిత్రాన్ని, తెలంగాణ ప్రజల బతుకు చిత్రాన్ని సమూలంగా, సమున్నతంగా మార్చి దేశంలోనే ఒక ఆదర్శ రాష్ట్రంగా, అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దాం..అయితే అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సరిగ్గా ఈ జనవరి 30న 420 రోజులు పూర్తిచేసుకుంటోంది. మోసపూరిత వాగ్దానాలతో ముఖ్యమంత్రి



అయిన రేవంత్ రెడ్డి ప్రతినిత్యం ప్రజలను వంచిస్తూనే ఉన్నారు. ఎన్నికల్లో పంచిన గ్యారెంటీ కార్డుకు, ఇచ్చిన 420 హామీలకు పాతరేసి అటెన్షన్ డైవర్షన్ డ్రామాలతో కాలం వెళ్లదీస్తున్నారు. దేశానికి వెన్నుముక అయిన రైతుకు తెలంగాణలోని రేవంత్ సర్కారు వరుస వెన్నుపోట్లు పొడుస్తోంది. రైతు భరోసా కింద 15 వేలు ఇస్తామని నమ్మబలికి ఏడాదిపాటు ఊరించిఊరించి చివరికి 6 వేలే ఇస్తామని ఉసూరుమనిపించింది. చివరికి వానాకాలం పెట్టుబడి సాయం ఎగ్గొట్టి రైతులను మళ్లీ అప్పుల పాలు చేసింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్ %ూాజూ% చైర్మన్ రత్నాకర్ రెడ్డి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శివరాజ్ పాటిల్, మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు పెద్ద గొల్ల ఆంజనేయులు, చీల మల్లన్న, పట్టణ పార్టీ కార్యదర్శి పిల్లిగుండ్ల వీరేశం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు కోడూరు రమేష్ సుధీర్ రెడ్డి మాజీ వైస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి ఎంపిటిసిలు సత్యనారాయణ భాస్కర్ సుధాకర్ మాధవరెడ్డి అహ్మద్ మాజీ కౌన్సిలర్లు సాతాన్ని శ్రీశైలం ఆకుల శివకుమార్ ఇంద్రమోహన్ గౌడ్ విద్యాసాగర్ రెడ్డి మోబిన్ షఫీ నసీర్ కోడూరు అంజన్న తాజా మాజీ సర్పంచ్లు మునిగే నవీన్ లక్ష్మారెడ్డి నరేష్ గౌడ్ హనుమంత్ రెడ్డి సలావుద్దీన్ దశరథ్ శేఖర్ సంగమేశ్వర్ %జూఖఎం% వైస్ చైర్మన్ పాండు నాయక్ నాయకులు కామిల్ విజయ్ కుమార్ విట్టల్ రెడ్డి అరీఫ్ కామిల్ సంగన్న శ్రీశైలం మాణిక్ రెడ్డి అక్షయ్ హరీష్ బసవరాజ్ నర్సింలు మనోహర్ తదితర మండల పట్టణ నాయకులు పాల్గొన్నారు

# రాజకీయ ప్రత్యర్థికి వివాహ ఆహ్వాన పత్రికందించిన ఎమ్మెల్యే

**తెలుగు - వెలుగు,తూ.గో.జిల్లా బ్యూరో:** ప్రసిద్ధ దేవాలయంగా పేరు గాంచిన తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు గణపతి పై సత్య ప్రమాణం చేసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన రాజకీయ బద్ధ శత్రువులు, ఉప్పు నిప్పులా ఉండే ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఒకే చోట కలవడం కేమెరా కు ఫోజులివ్వడం అందరిలో ఆసక్తి కలిగిస్తుంది.ఎమ్మెల్యే నల్లమిల్లి తనయుడు వివాహ వేళ ఈ సందర్భం చోటు చేసుకోవడం గమనీయం.అయితే ఇద్దరి ముఖాలులో కనీసం చిరు నవ్వు కూడా కనిపించకపోవడం విశేషం.గత ప్రభుత్వ హయాంలో ఒకరి పై మరొకరు రాజకీయ విమర్శలే కాకుండా కుటుంబ సభ్యులపై సైతం వ్యక్తిగత విమర్శలు చేసుకోవడం అప్పుడు సంచలనం సృష్టించింది.ఇంతకీ విషయం ఏమిటంటే ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతుల తనయుడు మనోజ్ రెడ్డి సుమేఘరెడ్డి వివాహానికి ఆహ్వానించడానికి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఇంటికి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతులు స్వయంగా వెళ్ళి వివాహ శుభలేఖ అందజేశారు.గత అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రస్తుత ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అప్పటి ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆసుపత్రి (ఇంటి)కి వెళ్ళి బాదుడే బాదుడు కరపత్రం అందజేయడంతో వీరిద్దరి మధ్య మరింత రగడ రాజుకుంది.మరోసారి ఒకరి పై మరొకరు విమర్శనాస్త్రాలు సంధించుకున్నారు.టిడిపి తమ కార్యక్రమంలో భాగంగా నల్లమిల్లి కరపత్రాలు ఎమ్మెల్యే సత్తి నివాసానికి వెళ్ళి ఇవ్వడంతో అప్పటి ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇందులో తప్పేముందని టీడీపీ వర్గాలు వాదించాయి. వీరిద్దరు,అనుచర వర్గం అనేక సార్లు వివిధ విమర్శలు చేసుకున్న సంగతి నియోజకవర్గ ప్రజలందరికీ ఎరుకే. ఇంతకీ ఎమ్మెల్యే



నల్లమిల్లి దంపతులు ప్రత్యేకంగా ఆహ్వానించిన వివాహానికి మాజీ ఎమ్మెల్యే సత్తి దంపతులు వెళ్తారా లేక డుమ్మా కొడతారా అనే అంశం ఇప్పుడు నియోజకవర్గ వ్యాప్తంగా చర్చనీయాంశమైంది.

# కాంగ్రెస్ అసమర్థ పాలన నిరసిస్తూ గాంధీ విగ్రహానికి వినతి

**తెలుగు వెలుగు న్యూస్ పెద్ద శంకరంపేట్:** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ పెద్ద శంకరంపేటలో గురువారం గాంధీ వర్ధంతి సందర్భంగా పేట మండల బి.ఆర్.ఎస్ నాయకులు గాంధీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు.. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ మాట్లాడుతూ 6 గ్యారంటీలు.. 420 హామీల అబద్ధపు పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అన్ని విధాలుగా మోసం చేస్తుందని విమర్శించారు.. ఇప్పటికీ రైతులకు రైతు భరోసా వేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.. అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేస్తూ పాలన కొనసాగిస్తుందన్నారు.. ఈ కార్యక్రమంలో మండల బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు మాణిక్ రెడ్డి.. సుభాష్.. అంజయ్య .. నరసింహులు.. అశోక్.. శ్రీనివాస్ వెంకట ..అశోక్.. దుర్గయ్య.. నాందేడ్ సాయిలు.. నగేష్.. శనిగరి సాయిలు ..బేతయ్య తదితరులు పాల్గొన్నారు.



# భరత్ నగర్ కాలనీలో గాంధీ వర్ధంతి వేడుకలు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** పూజ్య బాపూజీ మోహన్ దాస్ కరంచంద్ గాంధీ 77వ వర్ధంతి సందర్భంగా కూకట్పల్లి నియోజకవర్గం లోని భరత్ నగర్ కాలనీలో గురువారం వారి విగ్రహానికి గుడ్ మార్నింగ్ వాకర్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ పి నాగిరెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యదర్శి కె రవీందర్, కె భిక్షపతి, వెంకటేశ్వర్లు, బుచ్చిబాబు, పాండు ముదిరాజ్, శ్రీనివాస్ రెడ్డి, ఆనంద్, శివరాజ్, పట్టభిరెడ్డి, నర్సింగ్ రావు, ఉమా, తదితరుల పాల్గొన్నారు



## మహనీయుడు జాతి పిత మహాత్మాగాంధీ: దత్తుడు శ్రీను



**తెలుగు – వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో:** అహింసే ఆయుధంగా శాంతి మార్గంలో పోరాడి, కోట్లాది మంది భారతీయులకు స్వేచ్ఛ, స్వతంత్రం అందించిన మహనీయుడు జాతిపిత మహాత్మా గాంధీ అని తెలుగుదేశం పార్టీ అనపర్తి మండల అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను) అన్నారు.గురువారం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా నియోజకవర్గ కేంద్రం "అనపర్తి" గాంధీ బొమ్మ సెంటర్ లో ఆయన విగ్రహానికి కూటమి నేతలు పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కూటమి నేతలు మాజీ జెడ్పీటీసీ కర్రి శేషారత్నం, తాడి గంగిరెడ్డి, ప్రసాద్ రెడ్డి, ఓగిరెడ్డి రాధ, మామిడిశెట్టు శ్రీను,మేడపాటి సత్యనారాయణ రెడ్డి, చింతా ప్రకాష్ రెడ్డి,బెండమూరి రాజు, షేక్ దరియా, వెంకన్న బాబు,ఓగిరెడ్డి సత్తిబాబు,బెండమూరి రాధా కృష్ణ ఉన్నారు.

## జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ జనవరి 30:** నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణం లోని మంగళ్ పెట్ లో గల బస్ డిపో లో గురువారం రోజున జాతీయ రోడ్డు మాసోత్సవాల్లో పాల్గొన్నా నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులకు మా ప్రజా ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు మరియు ఆర్టీసీ లో పనిచేసే డ్రైవర్లు బస్సులను జాగ్రత్తగా నడపాలన్నారు,ప్రజలు కూడా ఆర్టీసీ కార్మికులు సహకరించాలన్నారు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం ప్రజలకు సురక్షితంగా సౌకర్యవంతంగా ఉంటుందని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు మున్సిపల్ తాజా మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్,రమేష్ చౌహాన్,డిపో మేనేజర్, ఆర్టీసీ కండాక్టర్లు, డ్రైవర్లు,తదితరులు పాల్గొన్నారు

## పూజా కార్యక్రమంలో పాల్గొన్న సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సదాశివపేట పట్టణంలోని ప్రభు మందిర్ లో సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే గారిని శాలువాతో సన్మానించారు.అనంతరం చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పాల్గొన్నారు.పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు కోడూరు రమేష్, గడిల సుధీర్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి, శాతాని శ్రీశైలం, విజయ్ కుమార్ యాదవ్, మనోహర్, పవన్, బాబి తదితరులు పాల్గొన్నారు...





## బోరంచ పోచమ్మ తల్లిని దర్శించుకున్నా మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ జనవరి 30:** నారాయణఖేడ్ నియోజకవర్గం మనూర్ మండలం బోరంచ నల్ల పోచమ్మ దేవాలయంలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మండల పార్టీ అధ్యక్షులు విఠల్ రావు పటేల్, మాజీ సర్పంచ్ పండరి ఉప సర్పంచ్ సునీల్, అశోక్,ఆంజనేయులు, రజాక్,ప్రభాకర్, తరుణ్, నరసింహులు యాదవ్, ప్రశాంత్ సాగర్ తదితరులు ఉన్నారు.

## పిచ్చి కుక్క స్వైరవిహారం బాలుడికి గాయాలు



**వికారాబాద్ జిల్లా బంట్వారం మండలం తెలుగు వెలుగు ప్రతినిధి జనవరి : 30 బంట్వారం:** బంట్వారం మండల కేంద్రంలోని బంట్వారం గ్రామానికి చెందిన వడ్డే తరుణ్ వయసు 6 సం"రాలు అనే బాలుడు ఆరుబయట ఆడుకుంటుండగా ఒక్క సారిగా పిచ్చి కుక్క దాడి చేసింది అక్కడే ఉన్న వారు 108 అంబులెన్స్ కి కాల్ చేశారు అక్కడే ఉన్న గ్రామస్తులు వెంబడించి ఆ పిచ్చి కుక్కను చంపారు అప్పుడే అక్కడకి చేరుకున్న 108 సిబ్బంది ఈయంటి మోహన్ పైలట్ బాల్ రాజు కుటుంబీకుల కోరిక మేరకు మెగుగైన చికిత్స కోసం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించరు గ్రామస్తులు మాట్లాడుతూ ఇప్పటికే గ్రామంలో 15 నుండి 20 మందికి పైగా కరిచి హాస్పిటల్ పాలైయినారు సంబంధిత అధికారులకు ఎన్ని సార్లు విన్నవించుకున్న నిమ్మకు నీరెత్తినట్లుగా శుద్ధం చూస్తున్నారని గ్రామస్తులు మండి పడుతున్నారు

## పరిగి పట్టణంలో కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్ పట్టుకున్న జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 30 తెలుగు వెలుగు :**పరిగి పట్టణంలో కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్ పట్టుకున్న జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు నమ్మదగిన సమాచారం మేరకు జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి ఆదేశాల అనుసరం గురువారం రోజు జిల్లా టాస్క్ ఫోర్స్ ఎస్సై ఎం . ప్రశాంత్ వర్ధన్ టాస్క్ ఫోర్స్ అధికారులు పరిగి పట్టణంలోని విఘ్నేశ్వర ట్రేడర్స్ పైన దాడులు నిర్వహించి 80 కేజీ ల అల్లం వెల్లులి పేస్ట్ పట్టుకొని సిజ్ చేసి, పరిగి పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయించడం జరిగింది. జిల్లాలో ఎక్కడైనా కల్తీ ఆహారపదార్థాలు అమ్మిన తయారు చేసిన వారిపైన చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరిగింది అని ఎస్పీ తెలిపినారు.

# నేడు పలుప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత

**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో:** శుక్రవారం(నేడు) దుప్పలపూడి సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మతులు నిమిత్తం ఉదయం 8 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దాట్ల శ్రీధర్ వర్మ ఒకటి ప్రకటనలో తెలిపారు.సరఫరా నిలిపివేసే ప్రాంతాలు అనపర్తిలో జిబిఆర్ విద్యా సంస్థల ఏరియా, ఇందిరానగర్,సునందన పేట,మార్కండేయపురం మార్కెట్,శేషగిరిరావుపేట, వెంకటరత్నపురం,మెయిన్ రోడ్,కెనాల్ రోడ్డు, ద్వారపూడి రోడ్డు, కాకినాడ రోడ్డు, కొప్పవరం, ఎల్ ఎన్ పురం,దుప్పలపూడి అని తెలిపారు.ఇండస్ట్రియల్ లైన్లు,వ్యవసాయ లైన్లు నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని శ్రీధర్ వర్మ కోరారు.



## కూటమి ప్రభుత్వ నిర్వాకంతో 2450 ఎంబిబిఎస్ సీట్లు నష్టం : తాటిపాక మధు




**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో:** రాష్ట్ర వ్యాప్తంగా 11 ప్రభుత్వ మెడికల్ కళాశాలలు నిర్మాణం లో ఉన్నాయని ఆ కళాశాలలు మేము నిర్మించలేమని కూటమి ప్రభుత్వం నేసనల్ మెడికల్ కమిషన్ కు లేఖ వ్రాసి 2025 విద్యా సంవత్సరం 700 వందల ఎం బి బి ఎస్ సీట్లు నష్టం కలిగించేలా చంద్రబాబు ప్రభుత్వం వ్యవహరించిందని సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు విమర్శించారు గురువారం రాజమహేంద్రవరం సీపీఐ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో మధు మాట్లాడారు. 2022 విద్యా సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్లో 13 ప్రభుత్వ వైద్య కళాశాలలు ఉన్నాయిని 2023లో ఆనాటి ప్రభుత్వం రూ. 8,480 కోట్లతో 17 కాలేజీల నిర్మాణం ప్రారంభించారని తెలిపారు.2025 -26 విద్యా సంవత్సరానికి 7 ప్రభుత్వ వైద్య కళాశాలలు అమలాపురం, బాపట్ల, నర్సీపట్నం,పాలకొల్లు, పార్వతీపురం, పిడుగురాళ్లు, పెనుగొండ లో ప్రారంభం కావాలని ఇవన్నీ నిర్మాణ దశల్లో ఉన్నాయని ప్రారంభం కానీ 11 కాలేజీలను మూసి వేయడానికి సేఫ్ క్లోజ్ కోసం జీవో నెంబర్ 27 జారీ చేసి ఒక కమిటీని ఏర్పాటు చేశారని ఈ 11 కాలేజీలు ప్రారంభించకపోవడం వల్ల మన ఏపీ విద్యార్థులు 2,450 మెడికల్ సీట్లను కోల్పోయారని మధు వివరించారు.గత మూడు రోజులుగా సిపిఐ కార్యాలయానికి 30 మంది వరకు నీట్ రాసిన విద్యార్థులు,పేరెంట్స్ వచ్చి కూటమి ప్రభుత్వం చేసిన నిర్వాకాన్ని చెపుతూ ఆవేదన వ్యక్తం చేయడం జరిగిందని ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఆలోచించి కొత్తగా నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాలల నిర్మాణాన్ని పూర్తిచేసి మెడికల్ సీట్లు వచ్చే విధంగా ప్రయత్నం చేయాలని లేని ఎడల సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ తో సంప్రదించి నీట్ విద్యార్థులు తల్లిదండ్రులతో భవిష్యత్తు ఆందోళన చేపడతామని మధు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కె రాంబాబు, సీపీఐ నగర కార్యదర్శి వి కొండలరావు, సహాయ కార్యదర్శి సప్ప రమణ, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి పి లావణ్య తదితరులు పాల్గొన్నారు

# 100వ అంతరిక్షం విజయవంతం





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సదాశివపేట పట్టణ మండల పరిధిలోని భారత్ లోని శ్రీహరికోట సతీష్ ధావన్ అంతరిక్ష ప్రయోగ కేంద్రం నుండి బుధవారం ఉదయం గం.6.23 నిమిషాలకు ప్రయోగించిన 100వ అంతరిక్ష ప్రయోగం విజయవంతం కావడంతో, సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలంలోని నిజాంపూర్ (కె )ప్రాథమిక పాఠశాల విద్యార్థులు 100 ఆకారంలో మానవహారం నిర్మించి ఈ 100 ప్రయోగాలు విజయవంతం కావడానికి కృషి చేసిన అనేకమంది శాస్త్రవేత్తలకు మరియు దానికి కారణభూతమైన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణ విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడుతూ శాస్త్రవేత్తలు నిర్వహించిన ఈ 100వ ప్రయోగం జి.ఎస్.ఎల్.వి. ఎఫ్15 అనేది భూమిలో ఉన్న ఖనిజాల పరిశోధన, వాతావరణంలో జరిగే మార్పులను, భూమి పొరలను అధ్యయనం చేస్తుందని ముఖ్యంగా నావిగేషన్ సంభందించిన అంశాలను సూచిస్తుందని విద్యార్థులకు తెలియజేశారు. ఇది 12 సంవత్సరాల పాటు సేవలందిస్తుందని అన్నారు.ఈనాటి శాస్త్రవేత్తలు ఆనాడు విద్యార్థులుగా ఉండి కష్టపడి చదివి భారతదేశానికి గుర్తింపు తెచ్చారని అదేవిధంగా మీరు కూడా కూడా బాగా కష్టపడి ఇష్టంతో చదువుకొని గొప్పవారై శాస్త్రవేత్తలు లాగానే మీరు కూడా భారతదేశానికి సేవ చేయాలని తద్వారా భారతదేశాన్ని అన్ని రంగాల్లో ముందు వరుసలో ఉండే విధంగా కృషి చేయాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ ఉపాధ్యాయురాలు సునీత విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణలో పలువురు ప్రముఖులను వివాహానికి ఆహ్వానించిన ఎమ్మెల్యే



**తెలుగు - వెలుగు, తూ.గో. జిల్లా బ్యూరో:** హైదరాబాద్ జూబ్లీహిల్స్ జె ఆర్ సి కన్వెన్షన్ విష్పర్ వ్యాలీ లో ఫిబ్రవరి 8 వ తేదీన జరగబోయే తూర్పుగోదావరి జిల్లా అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతుల కుమారుడు యువ నాయకులు నల్లమిల్లి మనోజ్ రెడ్డి సుమేఘరెడ్డి వివాహ వేడుకకు హాజరు కావాలని గురువారం హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ,మార్కెటింగ్,సహకార,చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,మేఘా ఇంజనీరింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ పివి కృష్ణారెడ్డి,వైస్ చైర్మన్ పి రాజేష్ రెడ్డి,పి సత్యనారాయణ రెడ్డికి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి వివాహ ఆహ్వాన పత్రిక అందించడం జరిగింది.అదే విధంగా తెలంగాణ స్టేట్,ఫైనాన్స్ డిపార్ట్మెంట్,ప్రభుత్వ ఉప కార్యదర్శి ఇవివి ఈశ్వరరావు, ఎబిఎన్ ఎండి రాధాకృష్ణ,మాజీ ఎంపీ మాగంటి మురళి మోహన్ కోడలు మాగంటి రూప,సతీష్ చంద్ర ఐఏఎస్ కి శుభలేఖలను అందించి వధూవరులను ఆశీర్వదించాలని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కోరారు.

## కార్యకర్త కుటుంబానికి పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కంగ్టి జనవరి 30:** నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండలం జమ్గి (బి ) గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చౌకన్ పల్లి నారాయణ చనిపోయిన విషయాలు తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారి కుమారులు గంగాధర్,జనార్ధన్, శ్రీనివాస్, విట్టల్ మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యాన్ని చెప్పిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు తాజా మాజీ జడ్పిటిసి ఆంజనేయులు సెట్, మండల పార్టీ ఉపాధ్యక్షులు సాయ గౌడ్, నాయకులు దత్తురావు, అంజయ్య చారి, శివాజీ రావు, సందీప్ రావు, కిష్టన్న, ప్రశాంత్ సాగర్ తదితరులు ఉన్నారు.

## స్వాతంత్ర్య అమరవీరులకు ఘన నివాళులు

● కలెక్టరేట్‌లో సంస్మరణ దినోత్సవం





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన త్యాగధనుల సంస్మరణ ను శహీద్ దివాస్ గా పాటిస్తు జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య అమరవీరులకు ఘన నివాళులు ఘన నివాళులర్పించారు. జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల సమావేశ మందిరంలో గురువారం జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మజ రాణి నేతృత్వంలో సంస్మరణ దినోత్సవం ను నిర్వహించారు. అమరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్తామనే సంకల్పాన్ని చాటుతూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భముగా డిఆర్ఓ మాట్లాడుతూ దేశానికి గాంధీ మహాత్మా అందించిన త్యాగాన్ని సిద్ధాంతాలను స్మరించుకునే రోజు అని ,జనవరి 30 శహిద్ దివాస్ గా పాటిస్తున్నారని అన్నారు . గాంధీజీ సిద్ధాంతాలు భారతదేశానికి మాత్రమే కాదు ప్రపంచానికి మార్గదర్శకంగా నిలిచాయని అన్నారు. చూపిన మార్గాలు ఈనాటికీ సమాజానికి అవసరమని అన్నారు .అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొని స్వాతంత్రోద్యమ అమరులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ.ఓ పరమేష్ , జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## బంట్వారంలో గాంధీ చిత్రపటానికి వినతిపత్రం ఇచ్చిన బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్



**వికారాబాద్ జిల్లా బంట్వారం మండలం తెలుగు వెలుగు న్యూస్ ప ప్రతినిధి జనవరి : 30** బంట్వారంభారత రాష్ట్ర సమితి కార్యనిర్వాక అధ్యక్షులు మాజీ మంత్రి కేటీఆర్ గారి పిలుపుమేరకు, వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ గారి ఆదేశానుసారం గురువాం రోజు బంట్వారం మండల కేంద్రంలో, 6 గ్యారంటీల గారడీ మేనిఫెస్టో 420 హామీలతో అధికారంలోకి వచ్చి 420 రోజులైనా అమలు చేయలేకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైన తీరుపై మహాత్మగాంధీ చిత్రపటానికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేదని చిగ్గుచేటు అని టిఆర్ఎస్ పార్టీ నాయకులు మండిపడ్డారు,ఈ కార్యక్రమంలో , మబ్బు రాజు, సీనియర్ నాయకులు మాణ్యయ్య, చిరంజీవి, ఎర్ర అనంతి, ఉపాధ్యక్షులు శివకుమార్, మాజీ వార్డు మెంబెర్ అశోక్ కుమార్, నగేష్, నర్సిములు, ప్రకాష్, అశోక్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## కాలువలు శిథిలం... మురుగు దుర్గంధం...



**వికారాబాద్ జిల్లా బంట్వారం మండలం తెలుగు వెలుగు ప్రతినిధి జనవరి : 30** బంట్వారంగత రెండు నెలలు గా బంట్వారం లోకల్ ఎస్సీ కాలనీలో ఒకటో వార్డులో మోరిలు తిస్తలేరు. పంచాయతీ కార్యదర్శి, అధికారుల దృష్టిలో ఉంచిన కూడా పట్టించుకోవడం లేదు. రోడ్డు పక్కన కూడా చెత్త వేస్తున్నారు. మోరీలు అయితే చెత్త చెదారం చేరి కంపు కొడుతోంది దోమల బెండదా చాలా ఉంది. ఏస్సీ కాలనీ 1వ వార్డ్ ఆంధ్ర బ్యాంకు నుంచి చర్చ్ వరకు చెత్త చేదారం తో మురుగు వాసనా తో కంపు కొడుతోంది. మోరీలు నుంచి చెత్త చెదారం తొలంగించగలరని మనవి. ఒక్క ఏస్సీ కాలనీ కాదు గ్రామం లో అక్కడక్కడా మోరీలు తీస్తలేరు ప్రజలు మురుగు వాసనా చాలా ఇబ్బందులు పడుతున్నారు.

## ఓ మహాత్మా-ఈ అసమర్థ ప్రభుత్వం కళ్లు తెరిపించుమని గాంధీజీ విగ్రహానికి వినతి పత్రం అందజేత మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ జనవరి 30:** నారాయణఖేడ్ పట్టణంలోని మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మరియు గులాబీ శ్రేణులు. అనంతరం తెలంగాణా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఈ రోజుకి 420 రోజులు పూర్తి అయినా ఇచ్చిన 420 హామీలలో విఫలం అయినా కాంగ్రెస్ ప్రభుత్వంనికి సతబుద్ధి ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి గారి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ శ్రేణులు మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పరమేష్, రామ్ సింగ్, విట్టల్ రావు పటేల్, మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్, కౌన్సిలర్ అభిషేక్ శెట్కార్ , ముజామిల్,కో ఆప్షన్ సభ్యులు గోపాల్, మాజీ మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు యాదులా,గని, మండల పార్టీ ఉపాధ్యక్షులు నరసింహులు యాదవ్,మాజీ సర్పంచులు వెంకన్న, సంగప్ప,యాకూబ్, శ్యామ్,రాజు నాయక్, రాములు నాయక్, దత్తు, రాజు, సల్మాన్,సిద్దు,గోపి, నాయకులు కోణం అంజయ్య, నారాయణ, నరసింహ గౌడ్, గంగారెడ్డి, శ్రీధర్ పటేల్, మచ్చేందర్, బాలరాజ్ సాగర్, ప్రశాంత్ సాగర్, శంకర్ నాయక్, సర్దార్ నాయక్, శ్రీకాంత్, సాయి యాదవ్, సలీం, సురేష్, మల్లేష్, చింటూ, కర్ణం రాజు, వెంకటేశం తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు



## సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన కామ్రేడ్ జాన్ వెస్లీ



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 30 తెలుగు వెలుగు** :సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గా ఏకగ్రీవంగా ఎన్నికైన కామ్రేడ్ జాన్ వెస్లీ ని విప్లవ అభినందనలు తెలియజేస్తూ వికారాబాద్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి రామకృష్ణ సుదర్శన్ సతీష్ నవీన్ గార్లు మర్యాద పూర్వకంగా కలిసి విప్లవ అభినందనలు తెలియజేస్తూ రాష్ట్ర ఎంబీ భవన్ కార్యాలయంలో కలవడం జరిగింది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై కేంద్ర ప్రభుత్వం ఖాళీగా ఉన్న నిరుద్యోగ పోస్టులను భర్తీ చేస్తామని ప్రభుత్వం ఎన్నికలలో హామీలు ఇవ్వడం జరిగింది తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదు ఇందిరమ్మ ఇండ్ల పేరుతో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలను మభ్యపెడుతూ రైతులకు రుణమాఫీ చేస్తామని ఇంతవరకు పూర్తిగా రుణమాఫీ చేయనటువంటి పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో ఉంది రైతు భరోసా కూడా ఆంక్షలు విధిస్తూ చేస్తున్న పరిస్థితి ఉంది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఎం పార్టీ ప్రజల పక్షం అనునిత్యం పోరాడుతుందని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రామకృష్ణ తెలపడం జరిగింది.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేత...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి నియోజకవర్గంలోని కెపిహెచ్బి డివిజన్ కి చెందిన వై. నుశాంత్ కి నానమ్మ సుగుణ సీనియర్ బిజెపి నాయకురాలు కి 60,000/- రూపాయల చెక్కు మంజూరైనవి కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధికి ధరకాస్తూ చేసుకోగ 60,000/- రూపాయలు మంజురు అయినవి. అట్టి చెక్కులను బండి రమేష్ చేతులమీదుగా బాలానగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం రోజున అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, ఎక్స్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య , మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి, డివిజన్ అధ్యక్షులు కుక్కల రమేష్ , సీనియర్ నాయకులు మగ్దూం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రకాష్, సుధాకర్, మరియు అరుణ్, సలీం, పర్వేజ్ రాజ్ పటేల్ ,వరాహల స్వామి, రజిత జోజమ్మ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ రేవంత్ రెడ్డి గారికి, శ్రీ బండి రమేష్ గారికి మరియు గారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## నేటి ప్రపంచానికి గాంధేయమార్గం స్ఫూర్తిదాయకం, మహాత్ముని ఆశయసాధనకు కృషి చేద్దాం: టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం




**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యమే కాంగ్రెస్ లక్ష్యం అని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పేర్కొన్నారు.జాతిపిత మహాత్మాగాంధీ 77వ వర్ధంతి సందర్భంగా గాంధీ భవన్ లో ఘనంగా వారి విగ్రహానికి మాజీ కేంద్ర మంత్రివర్యులు సర్వే సత్యనారాయణ, టీపీసీసీ అధికార ప్రతినిధులు డా. సత్యం శ్రీరంగం , శ్రీకాంత్ తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ మహాత్ముడి జీవితం ప్రతిఒక్కరికి మార్గదర్శకమని, జాతిపిత మహాత్మాగాంధీ స్మరణీయుడు, పూజ్యనీయుడు అని అన్నారు. సత్యము, అహింసలు గాంధీ నమ్మే సిద్ధాంత మూలాలు అని, సహాయ నిరాకరణ, సత్యాగ్రహము అతని ఆయుధాలు అన్నారు. తరతరాల బ్రిటిష్ సామ్రాజ్యవాద పాలన నుంచి బానిసత్వం సంకెళ్లు తెంపి భారతదేశానికి స్వాతంత్ర్యాన్ని తెచ్చిన మహానుభావుడు అని, భారతదేశానికి స్వాతంత్ర్యంకోసం గాంధీజీ చేసిన సేవలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. యువత గాంధీ అడుగుజాడల్లో నడిచి దేశానికి సేవ చేయాలని కొనియాడారు. గాంధీజీ కలలుగన్న స్వరాజ్యాన్ని నిర్మించి అయన అయన ఆశయసాధనకు కృషి చేద్దామని అన్నారు. ప్రపంచానికే స్ఫూర్తిగా నిలిచిన మహోన్నత వ్యక్తి మన జాతిపిత అని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూకట్ పల్లి జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ ఏర్పాటుకు దరఖాస్తుల ఆహ్వానం...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్ పల్లి, బాలానగర్ మండలాల జర్నలిస్టుల సంక్షేమం కోసం ఒక హౌసింగ్ సొసైటీని ఏర్పాటు చేయాలని కూకట్పల్లి ప్రెస్ క్లబ్ నిర్ణయించడం జరిగింది. ఈ హౌసింగ్ సొసైటీ లో కూకట్పల్లి , బాలానగర్ మండలాల ప్రాంతంలో పనిచేస్తున్న విలేకరుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామనీ వారు తెలియజేశారు. జర్నలిస్టులు దరఖాస్తు ఫారాలను కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కరీం, సీనియర్ జర్నలిస్ట్ ఆర్కే దయాసాగర్ ల వద్ద నుంచి తీసుకొవాల్సి ఉంటుందనీ తెలియజేశారు. వచ్చే శుక్రవారం ఫిబ్రవరి 7 వ తేదీ లోపు దరఖాస్తులు అందజేయాలి అని తెలియజేశారు. దరఖాస్తు ఫారం తో పాటు ఆధార్ కార్డు, అక్రిడిటేషన్ కార్డు, లేదా సంస్థ ఇచ్చిన గుర్తింపు కార్డు తోపాటు రెండు ఫోటోలను జతచేసి అందజేయాలని అలాగే దరఖా స్తు ఫారం కు వెయ్యి రూపాయలు, సభ్యత్వ నమోదుకు వెయ్యి రూపాయలు రుసుము ఉంటుందనీ చెప్పారు.

## కాంగ్రెస్ 420 హామీలపై బిఆర్ఎస్ పార్టీ వినుత నిరసన

● గాంధీ విగ్రహానికి వినతి పత్రం ...



**తెలుగు వెలుగు ప్రతినిధి హత్నూర జనవరి 30:** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నేటికీ 420 రోజులు గడిచిపోయిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల 420 హామీలకు అతి గతి లేదని దౌల్తాబాద్ బిఆర్ఎస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ అజ్మత్ అలీ (అజ్జు) ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ ఆర పిలుపుమేరకు కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు పూర్తి చేయనందుకు నిరసనగా గురువారం దౌల్తాబాద్ లోని గాంధీ విగ్రహానికి బిఆర్ఎస నాయకులతో కలిసి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని రోజు ఊదర గొడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఇచ్చిన హామీలపై కనీసం అవగాహన సైతం లేదని ఆయన అన్నారు. అలవి కాని హామీలతో అధికారం చేపట్టి గద్దెనెక్కిన తర్వాత హామీలను తుంగలో తొక్కారని అన్నారు. వృద్ధులకు 4000 పింఛన్, పెళ్లయిన ఆడపిల్లలకు తులం బంగారం, రైతు భరోసా కింద 15000 వేలు, ఒక్కటేమిటి నోటికి వచ్చిన హామీలను ఇచ్చి వాటిని అమలు చేసే ధ్యాసే లేదన్నారు. 6 గ్యారంటీలను అమలు చేయకుండా ప్రశ్నించే గొంతు లపై ఉక్కు పాదం మోపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలు అమలుపరిచే వరకు ప్రజల తరపున పోరాడుతామన్నారు. హామీల అమలుపై ప్రశ్నించిన నాయకులపై తప్పుడు కేసులు పెడుతున్నారని విమర్శించారు. ఎన్ని కేసులు పెట్టిన పేద ప్రజల కోసం పోరాడుతూనే ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో పటేల్ కిషన్, పిల్లముల యాదయ్య, పిలముల నవీన్, ఆరకటికే నందు, ప్రశాంత్ ,హైమత్ తదితరులు పాల్గొన్నారు

## శాంతి మార్గంలో దేశానికి స్వతంత్రాన్ని తీసుకువచ్చిన మహనీయుడు గాంధీ... బండి రమేష్



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** శాంతి అహింసలనే ఆయుధాలుగా చేసుకొని దేశానికి స్వాతంత్రం తెచ్చిన మహాత్మా గాంధీ మొత్తం భారతదేశానికే జాతిపితగా మారారని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ పేర్కొన్నారు. గాంధీజీ వర్ధంతి సందర్భంగా బాలా నగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహాత్ముడి ఫోటోకు రమేష్ స్థానిక నాయకులతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో గాంధీజీ పాత్ర మరువలేనిది అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్ ,బ్లాక్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్, మైనారిటీ నాయకులు, %ంఎ% సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు మరియు కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కార్పొరేట్లను అరెస్టు చేయడం ఏమైనా చర్య: కార్పొరేటర్ రోజా దేవి

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** జిహెచ్ఎంసి కౌన్సిల్ సమావేశంలో అభివృద్ధి మరియు సమస్యల గురించి మేయర్ ను నిలదీసినందుకు మేయర్ సమాధానం చెప్పకుండా సస్పెండ్ చేసినందుకు అడుగుతే బిఆర్ఎస్ కార్పొరేటర్లు అందరినీ అరెస్టు చేయించి రాంగోపాల్ పేట పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాధవరం రోజాదేవి మాట్లాడుతూ మేయర్ గద్వాల విజయలక్ష్మి బిఆర్ఎస్ పార్టీ ద్వారా ఎన్నికై కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అధికార పార్టీలో ఉంటేనే అభివృద్ధి జరుగుతుందని ఉద్దేశంతోటి కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయి ఈరోజు మమ్మల్ని సస్పెండ్ చేయడం ఆమెకు తగదని కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చిన తర్వాత మీరు మేయర్ గా పార్టీ మారి ఈ 14 నెలల కాలంలో జిహెచ్ఎంసి అభివృద్ధి గురించి ఎన్ని రూపాయలు మంజూరు చేశారని అడిగారు. గత 14 నెలల కాలంలో స్ట్రీట్ లైట్స్ రాకపోవడం ,శానిటేషన్ సరిగా చేయకపోవడం, కొత్తగా అభివృద్ధికి నిధులు మంజూరు చేయకపోవడ ఇలాంటి దారుణ పరిస్థితిలు జిహెచ్ఎంసి ఏర్పడినప్పుడు నుండి ఎప్పుడు లేవని బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు జిహెచ్ఎంసి కి శానిటేషన్ విషయంలో ఎన్నో అవార్డులు వచ్చాయని, నాళాలు కానీ వంతెనలు గాని ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని ఇప్పటికైనా సమస్యలపై చర్చించి బడ్జెట్ మీటింగ్ పెట్టాలని అడిగినందుకు సస్పెండ్ చేసి అరెస్టు చేయడం మీ కాంగ్రెస్ పార్టీ కక్షపూరితంగా వ్యవహరిస్తుందని అన్నారు.








## నాటు సారాపై విస్తృత దాడులు

### - ఎక్సైజ్ సిఐ నరేష్ రెడ్డి

**ఖానాపురం, జనవరి 30(తెలుగు వెలుగు):** నాటు సారా నిర్మూలనకై నిర్వహిస్తున్న ప్రత్యేక డ్రైవ్ లో భాగంగా నర్సంపేట ఎక్సైజ్ అధికారుల ఆధ్వర్యంలో ఖానాపూర్ మండలంలోని నాజీ తండా లో తెల్లవారుజామున విస్తృత తనిఖీలను నిర్వహించి నాటు సారా తయారీదారులను పట్టుకోవడం జరిగింది. ఈ దాడులలో 30 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకొని 1000 లీటర్ల చక్కెర పానకాన్ని ధ్వంసం చేసి నలుగురు వ్యక్తుల పైన కేసులు నమోదు చేయడం జరిగింది. ఈ దాడులలో నర్సంపేట ఎక్సైజ్ అధికారులు సీఐ నరేష్ రెడ్డి, టాస్క్ ఫోర్స్ ఎస్ఐ రమాదేవి, పోలీస్ ఎస్ఐ రఘుపతి వరంగల్ అర్బన్ టాస్క్ ఫోర్స్ అధికారులు ఖానాపూర్ పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## టెక్ జెనీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు...



**కరీంనగర్,జనవరి 30(తెలుగు వెలుగు):** దావోస్ పర్యటన ముగించుకుని జిల్లా కేంద్రమైన కరీంనగరానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, నేడు కరీంనగర్ లోని KSL గార్డెన్స్ లో టెక్ జెనీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర బీసీ సంక్షేమ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి బుద్ధి ప్రసాదించండి

● అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం,

● వెల్గటూర్, ఎండపల్లి బా.రా.స అధ్యక్షులు చెల్లూరి రామచంద్రన్ గౌడ్, సింహాచలం జగన్.

**వెల్గటూర్ జనవరి 30(తెలుగు వెలుగు):** జగిత్యాల జిల్లా వెల్గటూర్, ఎండపల్లి బారాస అధ్యక్షులు చల్లూరి రామచంద్రన్ గాడ్ సింహాచలం జగన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి బుద్ధి ప్రసాదించాలని గురువారం వినతి పత్రం సమర్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 420 రోజులు అయిన సందర్భంగా ఎన్నికల ముందు 420 హామీలు ఇచ్చి ఒక్క శాతం కూడా నెరవేర్చేలెదు అని వినతి పత్రంలో రాసినట్లు తెలిపారు. సంక్షేమ పథకాలు ప్రజలకు చేరకుండా, రైతులను, మహిళలను, విద్యార్థులను, యువకులను, అనేక విధాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు వినతి పత్రంలో పేర్కొన్నారు. ముఖ్యమంత్రి మంత్రులు ఎమ్మెల్యేలు నాయకులు వారి స్వంత ఆస్తులు పెంచుకోవడంలో ఉన్న శ్రద్ధ, ప్రజలకు ఏ విధమైన అభివృద్ధి చేయడం లేదు అని వినతి పత్రం సమర్పించారు. మాజీ ఎం.పీ.పీ కనమల్ల లక్ష్మి లింగయ్య, మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు పత్తిపాక వెంకటేష్, మాజీ ఎం.పీ.టీ.సీ గాజుల మల్లేశం, బా.రా.స ప్రధాన కార్యదర్శి జూపాక కుమార్, మూగల సత్యం, కుమ్మరి వెంకటేష్, ఓల్లాల విజయలక్ష్మి, రంగు తిరుపతి గౌడ్, కుశనపల్లి రాజమణి, భోగ రాజయ్య, కూశనపల్లి రవి,ఎర్రోళ్ల మహేష్, గంధం భాస్కర్, దుర్గం కృష్ణ, పడిదం వెంకటేష్, షేక్ దస్తగిరి, అలుగునూర్ సతీష్, అల్లక వెంకటేష్ బందెల సతీష్, భూసారపు అనిల్, అరికిల్ల మహేందర్, మంతెన లక్ష్మణ్, పాల్గొన్నారు.



తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
శుక్రవారం, 31 జనవరి 2025


## మహాత్మా గాంధీ వర్ధంతికి ఘన నివాళులు



**సైబరాబాద్ హైదరాబాద్,జనవరి 30(తెలుగు వెలుగు):** కమీషనర్ ఆఫ్ పోలీస్, సైబరాబాద్, అవినాష్ మొహంతి, ఐపీఎస్ తో పాటు సి పి . జోయెల్ డేవిస్, ఐపీఎస్. ఇతర పోలీసు అధికారులు మరియు సిబ్బంది , మహాత్మా గాంధీ 77వ వర్ధంతి సందర్భంగా ఆయనకు నివాళులు అర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. జాతిపితకు జాతి కృతజ్ఞతతో ఉందని, శాంతి, అహింస, సరళత, కరుణ, వినయంతో కూడిన గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని సీపీ అన్నారు. సైబరాబాద్ జాయింట్. సీపీ ట్రాఫిక్ డి.జోయల్ డేవిస్, ఐపీఎస్., ఏడీసీపీ రవిచందన్ రెడ్డి, సీఏఆర్ హెచ్‌క్యూఆర్‌టీఎస్ ఏడీసీపీ ఎస్‌కే షమీర్, సీఏవో అకౌంట్స్ వెంకట్ రెడ్డి, సీఏవో అడ్మిన్ గీత, జేఏవో సాయికుమార్, ఇన్‌స్పెక్టర్లు, మినిస్టీరియల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యశాలలో ఎత్తివేసిన కంటి అద్దాలు

**- కంటి వైద్య సౌకర్యం తిరిగి కల్పించాలి ఏవి.రమణ**



**మైదుకూరు జనవరి 30(తెలుగు వెలుగు):** మైదుకూరు ప్రభుత్వ వైద్యశాలలో ఎత్తివేసిన కంటి పరీక్షలు, అద్దాలు కల్పించే వైద్యసౌకర్యం తిరిగి ఏర్పాటు చేయాలని రైతు సేవాసమితి జిల్లా అధ్యక్షులు ఏవి.రమణ తెలిపారు, గురువారం రోజు మైదుకూరు పట్టణంలో రైతు సేవా సమితి మైదుకూరు పట్టణ అధ్యక్షుడు కే.రామ్మోహన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యశాలలో ప్రజలు ఎదుర్కొంటున్న ఈ క్రింది సమస్యలు పరిష్కరించాలని వైద్యాధికారి డాక్టర్ జోష్ణ రెడ్డి కి అందజేసే వినతిపత్రం అందజేశారు ప్రభుత్వ వైద్యశాలలో కంటి వైద్యశాలను తిరిగి ఏర్పాటు చేయాలి. ప్రభుత్వ వైద్యశాలలో ఎక్స్రే రే, స్కానింగ్ వంటి యంత్ర పరికరాలతో కలిగిన వైద్య సౌకర్యం కల్పించాలి, ప్రభుత్వ వైద్యశాలకు వచ్చే వృద్ధులు, వికలాంగులు, మానసిక పేషెంట్ల పట్ల ఆసుపత్రి సిబ్బంది వ్యవహరిస్తున్న తీరు మార్చుకోని సౌకర్యమైన వైద్య సేవలు అందించాలి, మైదుకూరు ప్రభుత్వ వైద్యశాలకు 108 ద్వారా వచ్చే పేషెంట్లకు ఫస్ట్ ఎయిడ్ పరీక్షలు చేసి అవసరమైతే జిల్లా స్థాయి వైద్యశాలలకు పంపించాలని, మైదుకూరు ప్రభుత్వ వైద్యశాలలో ఏదైనా ప్రమాదవశాస్తూ మరణించిన డెడ్ బాడీలకు మార్చురీ సౌకర్యం కల్పించాలి, పై సమస్యలపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని మెరుగైన వైద్య సేవలు అందించకపోతే రైతు సేవా సమితి ప్రజలను ఇతర ప్రజా సంఘాలను కలుపుకొని సమస్యలు పరిష్కారం అయ్యేవరకు నిరసన కార్యక్రమాలను చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామాంజనేయరెడ్డి, కోటయ్య గారి గురప్ప, కేశా. ఎరుకలయ్య, ఏకే. వలి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా మన జనప్రగతి

**• డివిజన్ ఇంచార్జ్ లక్ష్మన్న ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ**







**ఆదోని జనవరి 30(తెలుగు వెలుగు):** ప్రభుత్వానికి ప్రజలకు మధ్యలో వారి సమస్యల పరిష్కారం కోసం వారికిగా పనిచేసే పత్రికల్లో మన జనప్రగతి ఒకటిని ఆదోని సబ్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్, డి.ఎస్.పి హేమలత, ట్రాఫిక్ సిఐ గంట సుబ్బారావు అన్నారు. గురువారం కర్నూలు జిల్లా ఆదోని లో మన జనప్రగతి దినపత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను వివిధ శాఖల అధికారుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్య ఆత్మక కథనాలు కాకుండా ప్రజలకు ఉపయోగపడే, వారి సమస్యలు పరిష్కారం కోసం వార్త కథనాలు అందించాలని కోరారు భవిష్యత్తులో కూడా మరిన్ని ప్రజలకు ఉపయోగ రాసి మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవాలని వారు సూచించారు ఇప్పటికే జిల్లాలో అనేక కథనాల ద్వారా ప్రజలకు మేలు చేకూరి విధంగా కథనాలు వెల్లడించడం జరిగిందని ఈ పత్రికబోకు జిల్లాలో మంచి ఆదరణ ఉంద ని రాబోయే రోజుల్లో మరింత ఉన్న అభివృద్ధి వైపు నడవాలని వారు ఆకాంక్షించారు ఈ సందర్భంగా పత్రికా యాజమాన్యానికి అధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## నూతన కేఫ్ షాపు ప్రారంభోత్సవం



**కొండాపూర్ జనవరి 30(తెలుగు వెలుగు):** మార్తాండ్ నగర్ కాలనీలోని కార్నర్ కేఫ్ షాపును ముఖ్య అతిధిగా కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ విచ్చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా కార్నర్ కేఫ్ యాజమాన్యం ఏండి నవాజ్, మొహ్మద్ సలాఉద్దీన్ కు కార్పొరేటర్ హమీద్ పటేల్ శు భాభినందనలు తెలియజేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీనియర్ నాయకులు లక్ష్మి, షేక్ ఇమామ్, అజ్జు భాయ్, సంజు, కొండాపూర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ అబ్దుల్ వసిమ్, షాబుద్దీన్, అఫ్రోజ్, హనీఫ్ మాము, హనీఫ్, షఫీ, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అభివృద్ధి లేదు కక్ష సాధింపునకే ప్రాధాన్యతం

**• భవిష్యత్తు మనదే కష్టపడండి సముచుత స్థానం కల్పిస్తా**

**• వైసిపి రీజినల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి**



**కడప జనవరి 30(తెలుగు వెలుగు):** అనతి కాలంలోనే అసమర్ధ ప్రభుత్వంగా పేరుగాంచిన కూటమి పాలనపై పోరాటాలు చేసేందుకు వైసిపి శ్రేణులు సన్నద్ధం కావాలని ఉమ్మడి వైయస్సార్ జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపిలుపునిచ్చారు. కడప నగరం చలమారెడ్డి పల్లె ఎంఎస్ఆర్ వ్యాలీలో గురువారం నిర్వహించిన వైయస్సార్ ఉమ్మడి అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రమాణం చేయించారు. పి రవీంద్రనాథ్ రెడ్డి అధ్యక్ష వహించగా మాజీ డిప్యూటీ సీఎం అంజద్ భాష, నగర మేయర్ సురేష్ బాబు, రాజంపేట బద్వేలు శాసనసభ్యులు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, డాక్టర్ సుధా, మాజీ ఎమ్మెల్యేలు రఘురాం రెడ్డి, గడికోట శ్రీకాంత్ రెడ్డి, సతీష్ రెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు 8 నెలల పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి కరువైందని వైసిపి నాయకులు పై కక్ష సాధింపుల చర్యలు ఎక్కువయ్యాన్నారు. అక్రమ కేసులు పెట్టి జైల్లో నిర్బంధిస్తున్నారని కార్యకర్తలు ఎవరు అధైర్య పడకూడదని భవిష్యత్తులో మనదేనని ప్రతి ఒక్కరూ సైనికుల కష్టపడి పార్టీని తిరిగి అధికారంలోకి ఇచ్చి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకునేందుకే ఇప్పటినుంచి పోరాటాలు నిర్వహించాలన్నారు కష్టపడి ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగల్లో తత్కారన్నారు. సూపర్ సిక్స్ పథకాలు ఏమయ్యాయి అని ప్రశ్నించారు తల్లికి వందనం రైతు భరోసా విద్యా దీవెన వంటి పథకాలు నిర్వీర్యం చేశారని ఆరోపించారు రాష్ట్రంలో చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్ తరలిపి అభివృద్ధిని గాలికి వదిలేశారన్నారు. కూటమి ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండ కట్టాలని పిలుపునిచ్చారు. తొలిత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ విగ్రహానికి వైసిపి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా నలుమూల నుండి కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధిపై అవగాహన ర్యాలీ





**మంగళగిరి జనవరి 30(తెలుగు వెలుగు):** మంగళగిరి గణపతి నగర్లోని ఇందిరానగర్ యూపీహెచ్సీలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా జాతీయ కుష్టు నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం యూపీహెచ్సీ ఆధ్వర్యంలో కుష్టు వ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పీ అనూష మాట్లాడారు. కుష్టు వ్యాధిపై అవగాహన పెంచడానికి ప్రతి ఏడాది జనవరి చివరి ఆదివారం ప్రపంచ కుష్టు వ్యాధి దినోత్సవం జరుపుకుంటామని, మనదేశంలో జనవరి 30న మహాత్మా గాంధీ వర్ధంతి రోజున జాతీయ కుష్టు నివారణ దినోత్సవాన్ని జరుపుకుంటామన్నారు. ప్రస్తుతం ఈనెల 20 నుండి ఫిబ్రవరి రెండవ తేదీ వరకు జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటికి వచ్చి సర్వే నిర్వహిస్తున్నారని, ప్రజలు వారికి సహకరించాలన్నారు. చర్మంపై స్పర్శ లేని మచ్చలు, కను రెప్పలు మూతపడకపోవడం, అరచేతులు, అరికాళ్లలో స్పర్శ కోల్పోవడం, చేతుల నుండి వస్తువులు, కాళ్ల నుండి చెప్పులు జారిపోవడం తదితర లక్షణాలు ఉంటే పరీక్షలు చేయించుకోవాలన్నారు. కుష్టు వ్యాధిపై భయపడాల్సిన అవసరం లేదని, వ్యాధి లక్షణాలను తొలి దశలోనే గుర్తించి మందులు వాడినట్లయితే, అంగవైకల్యం నుండి బయటపడవ చ్చన్నారు. లక్షణాలు ఉన్న వారు సమీపంలోని హెల్త్ సెంటర్లలో ప్రభుత్వం అందించే ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ అనూష విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎయిమ్స్ డెర్మటాలజీ హెచ్ఓడీ డాక్టర్ హరిత, లెప్రసీ డీపీఎమ్ఓ జోసెఫ్, ఎయిమ్స్ సీఎఫ్ఎం డిపార్ట్మెంట్ వైద్యులు డాక్టర్ సోహమ్, డాక్టర్ ఉత్కర్ష తివారీ, జేఆర్ సీఎఫ్ఎం డిపార్ట్మెంట్ వైద్యులు డాక్టర్ హాసిని, హెల్త్ సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. తొలుత హెల్త్ సెంటర్లో మహాత్మా గాంధీ చిత్రపటానికి హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనూష, వైద్యులు, హెల్త్ సెంటర్ సిబ్బంది పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

## అంగన్వాడీ ల సమస్యల పరిష్కారానికి ప్రిన్సిపుల్ సెక్రటరీ హామీ



**రాయచోటి జనవరి 30(తెలుగు వెలుగు):** అంగన్వాడీ వర్కర్ల సమస్యల పరిష్కారానికి ప్రిన్సిపుల్ సెక్రటరీ సూర్యకుమారి హామీ ఇచ్చినట్లు ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ ( సీఐటీయూ ) జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు యస్. శ్రీలక్ష్మి, పి. రాజేశ్వరి కోశాధికారి పి. బంగారుపాప వర్కింగ్ ప్రెసిడెంట్ డి. భాగ్యలక్ష్మి లు తెలిపారు. గురువారం స్థానిక కలెక్టర్ ఆఫీస్ లోని స్పందన హాల్ లో జిల్లా ఐసీడీయస్ కు సంబందించి రివ్యూ సమావేశానికి హాజరయినా సందర్భంగా ప్రిన్సిపుల్ సెక్రటరీ సూర్యకిమారి ని కలసి సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు విలేకరుల తో మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా లో ఐసీడీయస్ నందు ఇటీవల విడుదల చేసిన నోటిఫికేషన్ లో అవకతవకలు ఉన్నాయని, ముక్యంగా హెల్పర్స్ కు ప్రమోషన్ లు ఇవ్వలేదని వెంటనే నోటిఫికేషన్ రద్దు చేసి కొత్త నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రెండు నెలలు జీతాలు రావాలని మూడు సంవత్సరాలనుండి సి బి ఈవెంట్స్ ఇవ్వలేదన్నారు. అర్బన్ ఏరియాలో పెరిగిన అద్దెలు ఇవ్వలేదన్నారు. రాయచోటి లో 7 నెలలు అద్దెలు ఇవ్వలేదని, మొబైల్స్ క్లారిటీ లేనందున నోట్ కెమెరా రద్దు చేయాలని, స్టాక్ సకాలంలో పంపిణీ చేయకుండా యఫ్ ఆర్ యస్ చేయమనడం సరైనది కాదన్నారు. రాజకీయ కక్ష్యతో హెల్పర్స్ ను హోల్డ్ పెట్టారని వెంటనే విధుల్లోకి తీసుకోవా లన్నారు. సమ్మె హామీలలో భాగంగా వేతనాలు పెంచలన్నారు. సుప్రీం తీర్పు ప్రకారం గ్రాట్యూటీ ఇవ్వాలని బిల్లులు,జీతాలు సకాలంలో ఇవ్వాలని చెప్పగా అన్ని రకాల సమస్యలు క్రమక్రమంగా పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ జిల్లా నాయకులు మధురవాణి, సిద్దమ్మ ఓబుళమ్మ లు పాల్గొన్నారు.

## మాలావత్ పూర్ణకు సన్మానం



**హైదరాబాద్ జనవరి 30(తెలుగు వెలుగు):** జేయన్టీయుహెచ్ యూనివర్సిటీలో ప్రముఖ భారతీయ పర్వతారోహకురాలు మాలావత్ పూర్ణని మర్యాదపూర్వకంగా సన్మానించిన యూనివర్సిటీ రెక్టర్ ప్రొఫెసర్ విజయ్ కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.వి.నరసింహ రెడ్డి, డైరెక్టర్లు డా.వసుమతి, డా.మాధవి కుమారి, డా.సుష్మా, డా. అరుణకూమారి, డా. శోభారాణి , డా. గిరిధర్ డా. సాహు చత్రపతి. మాలవత్ పూర్ణ మాట్లాడుతూ పర్వతారోహణ, ట్రెక్కింగ్ , అడ్వెంచర్ చేయాలనుకునే ఔత్సాహిక విద్యార్థిని విద్యార్థులకు తానే స్వయంగా శిక్షణ ఇస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థి నాయకులు, యూనివర్సిటీ పలువురు విద్యార్థిని విద్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక

ప్రతిక్షణం ప్రజల పక్షం

# బదిలీపై వెళ్తున్న ఎస్ఐకి ఘన సన్మానం

● గ్రామాల్లో ప్రశాంతతకు పాటుపడిన ఎస్సైని సన్మానించిన గ్రామస్తులు



**పత్తికొండ జనవరి 30(తెలుగు వెలుగు):** పత్తికొండ పోలీస్ స్టేషన్లో ఎస్సైగా పనిచేస్తున్నంత కాలం అందరితో అభిమానంతో పలకరిస్తూ, వారి సమస్యల కోసం కృషి చేసిన ఎస్సై వెంకటేశ్వర్లు పందికోన గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.గురువారం ఉదయం స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన వీడ్కోలు కార్యక్రమంలో రూరల్ సీఐ పులి శేఖర్, అర్బన్ సీఐ జయన్న సిబ్బంది ఆయనకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఇక్కడ పనిచేసినటకాలం ఆయన చేసిన సేవలను కొనియాడారు.పత్తికొండ మండలం పందికోన గ్రామానికి చెందిన మల్లికార్జున యాదవ్, బాలరాజు యాదవ్, శివ యాదవ్, బుల్లేని ఆదినారాయణ, గుంతకటి శీను, పుచ్చకాయల మాడ రాముడు తదితరులు ఎస్సైకి గజమాల వేసి సన్మానించారు.ఈ సందర్భంగా గ్రామాల్లో ఎలాంటి అన్నలు జరగకుండా అందరి సహకారంతో మంచి సేవలు అందించాలని కొనియాడారు.

# నీ త్యాగం ..అమరం

● నీ మార్గం.. అనుసరణీయం ● జాతిపితకు కాంగ్రెస్ పార్టీ ఘన నివాళి ● సిటి కాంగ్రెస్ ప్రెసిడెంట్ అప్జల్ ఖాన్



**కడప టౌన్ జనవరి 30(తెలుగు వెలుగు):** దేశం కోసం తన జీవితాన్ని ధారపోసిన జాతిపిత మహాత్మా గాంధీ త్యాగం చరిత్రలో అమరత్వం గా నిలిచిపోయిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం గాంధీ వర్ధంతి సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కడప నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడికి అఫ్జల్ ఖాన్, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పటాన్ మహమ్మద్ అలీ ఖాన్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పిస్తూ , మహాత్మా గాంధీ చూపిన శాంతి అహింస సమానత్వం అనుసరణీయ మార్గాలని సాగించారు దేశ స్వాతంత్రం కోసం సర్వం త్యాగం చేసిన మహాత్మా గాంధీని అప్పటి ఆర్ఎస్ఎస్ నాయకుడు గాడ్సే పొట్టన పెట్టుకోవడం బాధాకరమన్నారు అయితే భారతదేశ చరిత్రలో జాతిపిత మహాత్మా గాంధీకి శాశ్వత యశస్సు ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో కడప కాంగ్రెస్ పార్టీ డివిజన్ ప్రతినిధులు కమల్ భాష, జహెూర్ , హమీద్, ఖాదర్ ఖాన్ ,ఆబిద్, రహమతుల్లా ఖాన్, బాబ్జి తదితరులు పాల్గొన్నారు

# అరచేతిలో వైకుంఠం చూపుతున్న చంద్రబాబు

● పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి



**పత్తికొండ, జనవరి 30(తెలుగు వెలుగు):** కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించి, ఎన్నికల హామీలతో కనికట్ట చేసి మాయ మర్మం చేసిన ఎట్టకేలకు తన ముసుగు మొత్తం తీసేసారు అని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అన్నారు. గురువారం కర్నూల్లోని ఆమె నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ఏ హామీలైతే ప్రజలకు ఇచ్చి అధికారంలోకి వచ్చారో, ఇవాళ ఆ హామీలను నెరవేర్చలేమని, పథకాలు ఇవ్వలేమని నిక్కచ్చిగా సిగ్గు లేకుండా ప్రకటించి ప్రజలను దగా చేశారు అన్నారు. సాక్షాత్తు సచివాలయంలోని ప్రకటన చేసి ఎలాంటి సంకోచం లేకుండా భయం లేకుండా చంద్రబాబు నాయుడు మాత్రమే ప్రజల్ని మోసం చేయగలరు అని, ఎన్నికల సమయంలో జగనన్న చెప్పిన చంద్రముఖి సినిమాలోని డైలాగు ని గుర్తు చేశారు.మాట ఇచ్చి తప్పిన చంద్రబాబుని ప్రజలు ఎప్పుడు మర్చిపోరని, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి  విశ్వసనీయతను కూడా గుర్తుపెట్టుకుంటారని తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటై దాదాపు తొమ్మిది నెలలు కావస్తున్న ఈ అనతి కాలంలోనే రూ. 1.19 లక్షల కోట్ల అప్పులు తీసుకొచ్చారనీ, మరి అప్పులతో ఎక్కడ సంపాద సృష్టించారు. ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారు అనేది ప్రజలు అన్ని గమనిస్తున్నారని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలలో అమ్మఒడి, ఉచిత బస్సు, రైతన్నలకి పెట్టుబడి సాయం, 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు 1500, 20 లక్షల ఉద్యోగాలు ఇవన్నీ ఎక్కడ అని ప్రజల తరపున ప్రశ్నిస్తున్నామని గుర్తు చేశారు. ఎన్నికల ముందు జగనన్న ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో రాష్ట్రం శ్రీలంకగా మారిందని, ఆంధ్రకి అప్పులే శాపమని మరి అలాంటప్పుడు మీరు సూపర్ ఫిక్స్ పథకాలు ఎలా ఇస్తామని ప్రజలకు చెప్పారు అని ప్రశ్నించారు. కచ్చితంగా రాబోవు రోజుల్లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ అమలు చేసేదాకా ప్రతిపక్ష పార్టీ ప్రజలు తరపున పోరాడుతుందని తెలిపారు. వైఎస్ఆర్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్ రెడ్డి, క్రిష్ణగిరి మండల కన్వీనర్ ఆర్ బి వెంకటరాముడు, మరియు అనుబంధ సంఘాల పత్తికొండ తాలూకా అధ్య క్షులు, క్రిష్ణగిరి, మరియు వెల్దుర్తి మండలాల వైఎస్ఆర్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆది చింతలముని మల్లారెడ్డి స్వామిని దర్శించుకున్న ఆలూరు ఎమ్మెల్యే బుసినేని విరూపాక్షి



**ఆలూరు, జనవరి 30(తెలుగు వెలుగు):** ఆస్పరి మండలం తంగర డోన గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ ఆది చింతలముని నల్లారెడ్డి స్వామివారి 35వ ఆరాధన మహెూత్సవంలో ఆలూరు ఎమ్మెల్యే బుసినేని విరుపాక్షి పాల్గొన్నారు.గురువారం ఆలయ ధర్మకర్త భర్త పి.సీతారామరెడ్డి, గ్రామ సర్పంచ్ భర్త పి.రంగన్న అధికారులు వారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ఆలయాన్ని దర్శించుకుని స్వామివారికి పూజలు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకున్న అనంతరం గ్రామంలోని వైయస్సార్సీపి నాయకులు ఎమ్మెల్యే బుసినేని ఇరుపాక్షిని పూల మాలలు వేసి సన్మానించారు. అక్కడే ఏర్పాటు చేసిన భోజన కార్యక్రమంలో పాల్గొని కార్యకర్తలు భక్తులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు, మండల ఎంపీపీ, మండలంలో అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, మండలంలో అన్ని గ్రామాల వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు తంగరడోన గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు, గ్రామ ప్రజలు  పాల్గొన్నారు.

# అహింస వాది మహాత్మా గాంధీ



**కర్నూలు జనవరి 30(తెలుగు వెలుగు):** – అహింస వాది జాతిపిత మహాత్మా గాంధీ అని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పి మురళీకృష్ణ  అన్నారు. గురువారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోమాత్మ    గాంధీ వర్ధంతి సభ కార్యక్రమం ఏర్పాటు చేశారుఈ సందర్భంగా మురళి కృష్ణ మాట్లాడుతూ సమాజంలో నేడు చిన్న చిన్న వివాదాలు  పంతాలకు పట్టింపులకు పోయి దాడులు ప్రతి దాడులు హత్యలు ప్రతీకార హత్యలు జరుగుతున్న ఈ కాలంలో ఒక్క అహింసా మార్గం ద్వారానే భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టిన మహెూన్నత వ్యక్తి మహనీయుడు మన జాతిపిత మహాత్మా గాంధీ అని,  ప్రతి ఒక్కరూ జాతిపిత మహాత్మా గాంధీ  అడుగుజాడలలో నడవాలని మురళీకృష్ణ  అభిప్రాయ పడ్డారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహాత్మాగాంధీ గారి 77వ వర్ధంతి సందర్భంగా పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. మహాత్మా గాంధీ  అహింసావాది అని శాంతి, సహనం, ఓర్పు గలవారని బ్రిటీష్ పాలకులు ఎన్ని ఇబ్బందులు పెట్టినా సహనంతో భరించి చివరకు మనకు స్వాతంత్ర్యం సంపాదించి పెట్టారని అలాంటి  మహనీయుల త్యాగాలను భారతజాతి ఎన్నటికీ మరువలేరని మురళీకృష్ణ అభిప్రాయ పడ్డారు. ముందుగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు స్థానిక కొండారెడ్డి బురుజు వద్ద గల గాంధీ పార్కు నందలి శ్రీ మహాత్మా గాంధీ గారి విగ్రహమునకు పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం పార్టీ  కార్యాలయం నందు జాతిపిత మహాత్మా గాంధీ గారి చిత్ర పటమునకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమములో మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, జిల్లా కాంగ్రెస్ ఓబిసి చైర్మన్ డివి సాంబశివుడు, కాంగ్రెస్ నాయకులు ఎన్ చంద్రశేఖర్, కే రాఘవేంద్ర రెడ్డి, షేక్ ఖాజా హుస్సేన్, ఈ లాజరస్, మహిళా కాంగ్రెస్ ఏ వెంకట సుజాత, బి సుబ్రహ్మణ్యం, సయ్యద్ ఖాద్రి పాషా, సయ్యద్ నవీద్, డబ్బ్యా సత్యరాజు, షేక్ మాలిక్ భాష, రంగస్వామి, మల్లేశ్వరి, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# చందా మల్లమ్మ నేత్రదానం - ఇద్దరు అంధులకు చూపు

● కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపిన సేవాసమితి బృందం



**వేముల జనవరి 30(తెలుగు వెలుగు):** వేముల మండల పరిధిలోని స్థానిక కొత్తపల్లి గ్రామానికి చెందిన చందా మల్లమ్మ (85 సంవత్సరాలు) గురువారం ఆమె మరణించడంతో కుమారులు ఐనటువంటి మల్లిరెడ్డి,మల్లికార్జున రెడ్డి,నాగ మల్లారెడ్డి,కోడళ్ళు పార్వతి,నాగ రత్నమ్మ,లీలావతి,మనవల్లు మల్లారెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి,కార్తీక్ రెడ్డి,మనవరాళ్లు మహేశ్వరి,డాక్టర్ సుకన్య,మారుతీ,వెన్నెల లు నేత్రదానానికి అంగీకరిస్తూ మల్లమ్మ మనవరాలు,ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రముఖ సర్జన్ డాక్టర్ సుకన్య సమక్షంలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు లకు సమాచారం ఇవ్వడంతో టెక్నీషియన్ హరీష్ తో కలిసి మృతురాలి గ్రామానికి వెళ్లి పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి హైదరాబాద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి కి పంపడం జరిగింది.ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ...కుటుంబంలోని వ్యక్తి లేదా సన్నిహితులు మరణించిన సమయంలో నేత్రదానంపై అవగాహన కలిగి మనిషి మరణానంతరం మట్టి లో కలిసి పోయే నేత్రాలు దానం చేసి అంధులకు చూపు ఇచ్చే బృహత్కార్యం కోసం 9966509364 లేదా 7093204537 లకు సంప్రదించి అంధరహిత సమాజం కోసం ప్రతి కుటుంబం నేత్రదానం పుణ్య కార్యాన్ని ఒక సంప్రదాయం గా అలవరచుకోవాలన్నారు.ఈ సందర్భంగా నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు గ్రామ పెద్దలు,బంధువులు,సన్నిహితులు,సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

# శ్రీ శ్రీ శ్రీ నల్లమ్మ తల్లి దర్శించుకున్న కమలాపురం ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి



**కడప రూరల్ జనవరి 30(తెలుగు వెలుగు):** వీరపునాయినిపల్లి మండలం, కీర్తి పల్లె గ్రామంలో వెలసిన  శ్రీశ్రీశ్రీ నల్లనమ్మ తల్లి తిరుణాల మహెూత్సవం సందర్భంగా కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి అమ్మవారిని దర్శించుకుని పూజలు చేసిన అనంతరం వచ్చిన భక్తులకు కమిటీ వారు ఏర్పాటు చేసిన చీరలను మహిళలకు పంపినిచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి ని దేవాలయ చైర్మన్ రామి రెడ్డి విజయ్ కుమార్ రెడ్డి పూలమాల వేసి శాలువా వేసి ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మా గ్రామం నందు శ్రీ నల్లనమ్మ తల్లి తిరుణాల ప్రధానం గణపతి పూజ స్వస్తి వచనము మండప ఆరాధన అమ్మవారికి విశేషాలు కుంకుమార్చనలు జరుగును అన్నారు. 31 తేదీన శుక్రవారం వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం అలాగే బండలాగుడు పోటీలు జరుగునన్నారు.కావున ఈ తిరుణాలలో భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు.

# జిల్లా ప్రభుత్వాసుపత్రిలో నేషనల్ హెల్త్ మిషన్ ప్రత్యేక పరిశీలన



**ప్రొద్దుటూరు, జనవరి 30(తెలుగు వెలుగు):** స్థానిక జిల్లా ప్రభుత్వాసుపత్రిలో వైజాగ్ పాపులేషన్ రిసెర్చ్ సెంటర్ ప్రజలకు అందుతున్న ఆరోగ్య సేవలపై నేషనల్ హెల్త్ మిషన్ గురువారం ప్రత్యేక పరిశీలన కార్యక్రమం చేపట్టింది. జిల్లా ఆసుపత్రిని డాక్టర్ రమణ, శ్రీనివాస్ బృందం సందర్శించి, ప్రజలకు అందుతున్న ఆరోగ్య సేవలు, సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు, ఇక్కడ అందిస్తున్న ఆరోగ్య సేవలు, ఆస్పత్రిలో ఎక్విప్మెంట్ కొరతలు ఏమైనా ఉన్నాయా, ఆసుపత్రి సేవలు జాతీయ ఆరోగ్య పోర్టల్ లో నమోదు అవుతున్నాయా లేదా అన్న దానిని పరిశీలించినట్లు పరిశీలన బృందం తెలిపింది.



# రక్తదానం మరొకరి ఆయుస్సు నిలుపుతుంది

**ప్రొద్దుటూరు జనవరి 30(తెలుగు వెలుగు):** రక్తదానం మరొకరి ఆయుస్సు నిలుపుతుందని శ్రీ వెంకటేశ్వర పశు వైద్య కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ శ్రీనివాస ప్రసాద్ అన్నారు. గురువారం అమర వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మండలంలోని గోపవరం లో వున్న పశువైద్య కళాశాలలో ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో, రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారంతో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూగ జీవులకు సేవ చేయడంతో పాటు, రక్తదానం చేస్తూ ఆదర్శంగా నిలవడం ఆనందకరమన్నారు. కళాశాలలో దాదాపు 115 యూనిట్ల రక్తదానం జరిగిందని, 1 యూనిట్ తో ముగ్గురి ప్రాణాలు కాపాడే అవకాశం ఉందని వివరించారు. శిబిరానికి కృషి చేసినటువంటి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఇందిరా,ఇతర సిబ్బంది కళ్యాణిలను, రక్తదానం చేసిన విద్యార్థులను, అధ్యాపకులను అభినందించారు. అనంతరం రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఇందిర, డాక్టర్ చరిత డాక్టర్ రాజ్ కిషోర్, డాక్టర్ శ్రీవాణి, ప్రశాంత్ ,రాయల్ రెడ్డి ,అశోక్, కళ్యాణి, హరిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే రాచమల్లుకు మాతృవియోగం



**ప్రొద్దుటూరు జనవరి 30(తెలుగు వెలుగు):** ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే, వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డికి మాతృవియోగం కలిగింది. ఆయన తల్లి రాచమల్లు మునిరత్నమ్మ (85) గురువారం మృతి చెందారు. హైదరాబాద్ నగరంలో మరణించిన ఆమె మృతదేహాన్ని హైదరాబాద్ నుండి గురువారం సాయంత్రం ప్రొద్దుటూరు లోని మాజీ ఎమ్మెల్యే నివాసానికి చేర్చారు. దీంతో ప్రొద్దుటూరు నియోజకవర్గ వైసీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అక్కడికి చేరుకొని ఆమెకు నివాళి అర్పించారు. కాగా శనివారం ఆమె అంత్యక్రియలు జరుగుతాయని మాజీ ఎమ్మెల్యే రాచమల్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ

**ప్రొద్దుటూరు జనవరి 30(తెలుగు వెలుగు):** మహాత్మా గాంధీ 77 వర్ధంతి సందర్భంగా లయన్స్ క్లబ్ వారు ఆర్యవైశ్య వృద్ధాశ్రమం వద్ద గురువారం దివ్యాంగులకు, కుష్టి వ్యాధిగ్రస్తులకు దుప్పట్లు, అన్న ప్రసాదం అందజేశారు. లయన్స్ క్లబ్ గవర్నర్ రామచంద్ర ప్రకాష్ రావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరము ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నాం లయన్స్ క్లబ్ ద్వారా 220 దేశాలలో సంస్థ తరఫున శివ కార్యక్రమాల నడుస్తున్నాయని, లయన్స్ క్లబ్ సభ్యులు కొన్ని లక్షల మంది సేవా కార్యక్రమంలో ముందు ఉంటారని వివరించారు. ఈ కార్యక్రమంలో కామిశెట్టి కృష్ణమూర్తి, జూటూరు పద్మనాభయ్య, బిజెపి సీనియర్ నాయకుడు చలపతిరావు, సెక్రటరీ అశోక్ కుమార్, బి రామలింగేశ్వర రావు, జిల్లా ప్రెసిడెంట్ గారు. నూర్ భాషా, రవి తదితరులు పాల్గొన్నారు.



# స్వాతంత్ర్యం తీసుకొచ్చిన మహనీయుడు జాతిపిత



**మంగళగిరి జనవరి 30(తెలుగు వెలుగు):** అహింసే పరమధర్మంగా, సత్యం, న్యాయంతో భారతావనికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన మహనీయుడు జాతిపిత అని వక్తలు కొనియాడారు. గాంధీజీ వర్ధంతి సందర్భంగా మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో గురువారం వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, గాంధీజీ కలలుకన్న గ్రామ స్వరాజ్యం గామాల్లో చూడాలని, గాంధీజీ చెప్పిన మార్గంలో నడవాలని కోరారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం గాంధీజీ ఆశయాలను నెరవేర్చేందుకు కృషి చేస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, యువ నాయకుడు లోకేష్ గాంధీజీ చూపిన మార్గంలో నడిచి రాష్ట్రంలోని యువత, బడుగు, బలహీన వర్గాలకు మంచి భవిష్యత్తును అందించే దిశగా అడుగులు వేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే బుర్ల రామాంజనేయులు, మండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ,ఆంధ్రప్రదేశ్ నూనెగింజల ఉత్పత్తిదారుల సహకార సంస్థ చైర్మన్ గండి బాబ్జీ, ఏపీ టైలర్స్ ఫెడరేషన్ మాజీ చైర్మన్ ఆకాశపు వీవీఎల్ఎన్ స్వామి, ఎన్నారై వింగ్ రాజశేఖర్, కార్యాలయ కార్యదర్శి ఏవీ రమణ, టీడీపీ మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్ర, టీడీపీ కార్యాలయ ఆహ్వాన కమిటి సభ్యులు పర్చూరి కృష్ణ, హాజి హసన్ బాష తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ సిలిండర్ లీక్ భయభ్రాంతులకు గురైన ప్రజలు



**మంగళగిరి జనవరి 30(తెలుగు వెలుగు):** గ్యాస్ గోడౌన్ వద్ద గ్యాస్ సిలిండర్ లీక్ అవడం వలన ఒక్కసారిగా ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు.గురువారం మంగళగిరి పట్టణంలోని డిపో రోడ్డు సమీపంలో గల గ్యాస్ గోడౌన్ వద్ద ఒక్కసారిగా గ్యాస్ సిలిండర్ లీక్ అవ్వడం వలన ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. ఆ ప్రాంతంలో చుట్టుపక్కల అనేక సాఫ్ట్వేర్ కంపెనీలు, ప్రభుత్వ కార్యాలయాలు ఉండడం గమనార్హం గ్యాస్ గోడౌన్ వారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆ ప్రాంత వాసులు వాపోతున్నారు. ఆ ప్రాంతంలో ఉన్న సాఫ్ట్వేర్ కంపెనీలు, ప్రభుత్వ కార్యాలయాలలో పనిచేస్తున్న సిబ్బంది భయాందోళనకు గురవుతున్నారు. వెంటనే సంబంధిత అధికారులు కలుగజేసుకుని ఆ ఆ గోడౌను పై తగు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. జననివాసాలు లేని ప్రాంతాలకు తరలించాలని ప్రజలు, ఆ ప్రాంత ప్రభుత్వ, ప్రవేట్ కార్యాలయాల సిబ్బంది వాపోతున్నారు. ఇదిలా ఉండగా మంగళగిరి పట్టణంలోని పలు ప్రాంతాలలో అనధికారికంగా రీఫిలింగ్ పాయింట్లు నడుస్తున్నాయి. అనేకసార్లు లీకేజీ అయిన ఘటనలు కూడా చోటు చేసుకుంటున్నాయి.సివిల్ సప్లై అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ప్రజల నుండి విమర్శలు వినిపిస్తున్నాయి.నేపథ్యంలో ప్రమాదాలు జరగకముందే ఇలాంటి పాయింట్లు పై అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# నేటి సాధారణ సమావేశము వాయిదా

**- బడ్జెట్ సమావేశం యధాతథం**

**ప్రొద్దుటూరు జనవరి 30(తెలుగు వెలుగు):** స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ భవనంలో శుక్రవారం నిర్వహించవలసిన సాధారణ సమావేశాన్ని వాయిదా వేసినట్లు మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కొంత మంది కౌన్సిలర్లు ఆ సమావేశంలో కొన్ని అంశాల పైన ఫైల్స్ చూడాలని కోరారని, అందువలన ఈ సమావేశాన్ని వాయిదా వేయడమైనదని, సాధారణ సమావేశం ఫిబ్రవరి 21వ తేదీ శుక్రవారం నిర్వహించబడునని వివరించారు. అయితే నేడు నిర్వహించవలసిన బడ్జెట్ కు సంబంధించిన ప్రత్యేక సమావేశం యధావిధిగా జరుగుతుందని తెలిపారు. వైస్ చైర్ పర్సన్ లు, కౌన్సిలర్లు, ఎక్స్ అఫీషియో మెంబర్లు, కో-ఆప్షన్ మెంబర్లు గుర్తించాలని సూచించారు.

# ఆటోడ్రైవర్ నిజాయితీ - అభినందించిన టూ టౌన్ సీఐ యుగంధర్



**ప్రొద్దుటూరు జనవరి 30(తెలుగు వెలుగు):** స్థానిక ఆచారి కాలనీకి చెందిన పోచిమరెడ్డి స్వరూప అనే మహిళ స్థానిక వివేకానంద క్లాత్ మార్కెట్ లోని వినాయక శారీస్ సెంటర్లో పని చేస్తుంది. బుధవారం సాయంత్రం పని ముగించుకొని ఇంటికి వెళ్ళడానికి వివేకానంద క్లాత్ మార్కెట్ ఎదురుగా ఆటో ఎక్కి కాలవకట్ట మల్లెల్లమ్మ గుడి దగ్గర ఆటో దిగినది. ఆటోడ్రైవర్ షేక్ నజీర్ భాష, రాత్రి శ్రీనివాసనగర్ లోని తన ఇంటికి వెళ్ళాక తన ఆటోలో ఒక చిన్న బాక్స్ నందు సుమారు మూడు తులాలకు పైగా ఉన్న బంగారు తాళిబొట్టు చైను గుర్తించి, తన ఆటోలో ఎవరో మార్చి పోయి ఉంటారని ఈ దినం ఉదయం టూ టౌన్ సిఐ యుగంధర్ ని సంప్రదించగా సీఐ తన సిబ్బంది సహాయంతో సదరు బంగారు తాళిబొట్టు చైను మర్చిపోయిన మహిళను పోచిమరెడ్డి స్వరూపగా గుర్తించి ఆమెకు బంగారు చైను అప్పగించారు. సుమారు రెండున్నర లక్షల విలువైన బంగారు చైన్ తిరిగి అప్పగించిన ఆటోడ్రైవర్ షేక్ నజీర్ భాష నిజాయితీని టూ టౌన్ సీఐ యుగంధర్ మరియు స్థానికులు అభినందించారు. గురువారం సీఐ ఆటోడ్రైవర్ ను శాలువా కప్పి సత్కరించారు.

# ఏఎన్యు డిగ్రీ మూడవ సెమిస్టర్ ఫలితాలు విడుదల



**మంగళగిరి జనవరి 30(తెలుగు వెలుగు):** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం గత నవంబర్ లో నిర్వహించిన డిగ్రీ కోర్సుల 3వ సెమిస్టర్ పరీక్ష ఫలితాలను గురువారం వీసి ఆచార్య కే గంగాధరరావు విడుదల చేశారు. ఈ పరీక్షలకు 9329 మంది హాజరవుగా 5198 మంది ఉత్తీర్ణులు అయ్యారని ఆయన తెలిపారు. పరీక్షల ఫలితాలను విశ్వవిద్యాలయ అధికారిక వెబ్ సైట్ %www.anu.ac.in% లో పొందుపరిచినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పరీక్షల నియంత్రణ అధికారి ఆలపాటి శివప్రసాదరావు మాట్లాడుతూ ఫలితాలపై విద్యార్థులకు సందేహాలు ఉంటే రీవాల్యుయేషన్ కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఒక్కో జవాబు పత్రానికి 1490 రూపాయలు ఫిబ్రవరి 13వ తేదీ లోగా చెల్లించి కళాశాల ద్వారా డిగ్రీ పరీక్షల కోఆర్డినేటర్ కార్యాలయానికి పంపాలని సూచించారు. ఈ సందర్భంలో రెక్టార్ ఆచార్య రత్న షీలా మణి, రిజిస్ట్రార్ ఆచార్య జీ. సింహాచలం, డిగ్రీ పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య ఎన్. వి. కృష్ణారావు, ఓఎస్డి. ఆచార్య ఆర్ వివిఎస్ఎస్ఎన్ రవికుమార్, దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ఆచార్య వి వెంకటేశ్వర్లు, రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ పి సుధాకర్, ఆచార్యకే ధనలక్ష్మి, పరీక్షల నోడల్ ఆఫీసర్ రెడ్డి ప్రకాష్ రావు, సిటిఏ, ఏసిటిఏ, పరీక్షల అధికారులు పాల్గొన్నారు.

# ఏపీఎంసీడీసీ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావుతో భేటి

**- ఏపీఎంసీడీసీ మేనేజింగ్ డైరెక్టర్ గిరీషా**



**మంగళగిరి జనవరి 30(తెలుగు వెలుగు):** ఏపీ మెడికల్ సర్వీసెస్ , ఇన్ఫ్రా స్ట్రక్చర్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ (ఏపీఎంసీడీసీ ) చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు గారిని ఈరోజు ఉదయం మంగళగిరిలోని ఆటోనగర్ నందు గల ఏపీఎంసీడీసీ కార్యాలయంలో మేనేజింగ్ డైరెక్టర్ గిరీషా మర్యాదపూర్వకంగా కలిశారు. చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు గారితో మేనేజింగ్ డైరెక్టర్ గిరీషా భేటీ అయ్యారు.కూటమి ప్రభుత్వం చేపట్టిన మంగళగిరి మరియు పిఠాపురం లో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి పనులపై మరియు పలు అంశాలపై చర్చించి రాష్ట్రంలో మెరుగైన ప్రభుత్వ వైద్యసేవలను పేదప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేలా కృషిచేయాలని తెలిపారు.

# ఫీల్డ్ అసిస్టెంట్ పోస్ట్ కోసమే హత్య చేశారు

**● హత్య కేసులో ముగ్గురు నిందితుల అరెస్ట్**



**ఆలూరు జనవరి 30(తెలుగు వెలుగు):** ఈనెల 24న ఆలూరు తాలూకా అరికెర గ్రామంలో జరిగిన ఫీల్డ్ అసిస్టెంట్ బండారి ఈరన్న హత్య కేసులో అతని భార్య నాగలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టామన్నారు. ఈ కేసులో దబ్బల గాదిలింగ, గోవర్ధన్ మహేష్ అనే ముగ్గురు నిందితుల ను అరెస్టు చేశామని,ఈ హత్య కేవలం ఫీల్డ్ అసిస్టెంట్ పోస్ట్ కోసమే జరిగిందని డిఎస్పి వెంకటరామయ్య తెలిపారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితులను పత్రిక విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టు నుండి తప్పుకోవాలని మృతుడు బండారి ఈరన్నకు ఎన్నిసార్లు చెప్పినా వినకపోవడంతో అతన్ని అంతమొందిస్తే పోస్ట్ తమకు వస్తుందని ఆశతోనే ఈ హత్య చేసినట్లు పోలీసుల విచారణలో తేలింది అన్నారు.పోలీసులు ఈ కేసును చాలెంజ్ గా తీసుకొని వారం రోజుల్లో నిందితులను అరెస్టు చేశామని హంతకుల నుండి గొడ్డలి, మూడు స్కూటర్లు, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. కేసు ఎంత త్వరగా పరిష్కరించిన పోలీసు సిబ్బందిని ఆయన అభినందించారు.

# పిల్లలకు స్పర్శ పై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ గీతాభార్గవి



**బొమ్మనహాల్ జనవరి 30(తెలుగు వెలుగు):**మండల పరిధిలోని శ్రీధరగట్టప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వైద్యాధికారిణి,డాక్టర్ గీతాభార్గవి అధ్వర్యంలో పాఠశాల పిల్లలకు స్పర్శ పై అవగాహన కల్పించారు,స్పర్శ లేని,రాగి,రంగు మచ్చలు,కుష్ఠ కావొచ్చు అని, అల కనపడిన వెంటనే తప్పకుండా, ఆసుపత్రి నందు పరీక్ష చేయించు కోవాలని తెలిపారు,మరి ఆరోగ్యం పట్ల తప్పక జాగ్రత్తలు తీసుకోవాలి అని తెలియజేశారు,కార్యక్రమంలో విజయభారతీ హెల్త్ ఎడ్యుకేటర్, చంద్ర నారాయణ హెడ్ మాస్టర్, ఉమాదేవి సూపర్ వైజర్,యర్రమ్మ ఏఎన్ఎం,గంగమ్మ,ఆషా,పాఠశాల విద్యార్థులు,పాల్గొన్నారు.

# ఎస్సీ,ఎస్టీ,బిసీ సబ్సిడీ రుణాల పైన మహిళా సంఘలకు అవగాహన కల్పించాలి

**● వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ ఆంజనేయులు**

**● వేములలో కమ్యూనిటీ కోఆర్డినేటర్ల ప్రగతి సమీక్ష సమావేశం**

**వేముల జనవరి 30(తెలుగు వెలుగు):**ఎస్సీ,ఎస్టీ,బిసీ సబ్సిడీ రుణాల పైన మహిళా స్వయం సహాయక సంఘాలకు కమ్యూనిటీ కో-ఆర్డినేటర్లు అవగాహన కల్పించిలనివెలుగు అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ ఆంజనేయులు పేర్కొన్నారు.వేముల మండలం కేంద్రంలోని స్థానిక శ్రీశక్తి భవన్ నందు కమ్యూనిటీ కోఆర్డినేటర్ ల ప్రగతి సమీక్ష సమావేశాన్ని గురువారం ఉదయం వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ ఆంజనేయులు నిర్వహించారు.అందులో భాగంగా ఆయన మాట్లాడుతూ..బ్యాంకు లింకేజ్ కి అర్హత కలిగిన ప్రతి స్వయం సహాయక సంఘానికి బ్యాంక్ ల ద్వారా రుణాలు మంజూరు చేయించాలని సూచించారు.డ్వాక్రా మహిళలు వ్యక్తిగతంగా నిర్వహించుకునే వ్యాపార కార్యక్రమాలకు వ్యక్తిగత రుణాలను నారీ శక్తి స్వయం సిద్ధ రుణాలను,శ్రీనిధి రుణాలు అనుసంధానం చేయాలని సూచించారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కల్పిస్తున్న బీసీ కార్పొరేషన్ ఎస్సీ కార్పొరేషన్ ఎస్టీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాల పైన మహిళా సంఘ సభ్యులకు అవగాహన కల్పించి అవసరము అర్హతలు కలిగిన వారికి ఆన్లైన్ లో రుణ దరఖాస్తు ఫారాలను నమోదు చేయించే విధంగా మార్గ నిర్దేశం చేయాలనీ కోరారు.గ్రామీణ ప్రాంతం లో ఉల్లాష్ వయోజన విద్యా కార్యక్రమం పర్యవేక్షణ చేయాలనీ వాలంటీర్ టీచర్ లకు సూచనలు చేయాలనీ తెలిపారు.గ్రామ సమాఖ్య అసిస్టెంట్లకు 5 నెలల గౌరవ వేతనం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిందని తక్షణమే వారి ఖాతాలకు జమ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ కోఆర్డినేటర్లు జ్యోతి జైపాల్,నాగేశ్వరి,గంగరాజు మండల సమాఖ్య అకౌంటెంట్ చిన్నారెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.



# జాగ్వార్ బాత్ లైటింగ్ షో రూమ్ ప్రారంభం

**కడప జనవరి 30(తెలుగు వెలుగు):** కడప నగరం ఓల్డ్ చిన్న చౌక్ బైపాస్ బజాజ్ షోరూం పక్కన మద్రాస్ రోడ్ పరిధిలో జాగ్వార్ బాత్, లైటింగ్ షోరూమ్ ని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల డిస్ట్రిబ్యూటర్ సూర్య ఇంటర్నేషనల్ అధినేత డా. పెండ్యాల హరినాథ్ బాబు గురువారం ప్రారంభించారు. అనంతరం జనతా ఏజెన్సీ ప్రోప్రైటర్ షేక్ మహమ్మద్ ఆషిఫ్ మాట్లాడుతూ కాలానికి అనుగుణంగా కొత్త డిజైన్లతో ఇంటికి సంబంధించిన అన్ని రకముల శానిటరీకి సంబంధించి బాత్రూమ్స్, లైటింగ్ లభించును అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాగ్వార్ బ్రాంచ్ హెడ్ అభిజిత్ సింగ్, సూర్య ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి. వెంకటేశ్వర రావు, ఏపీ ప్రాజెక్ట్స్ రిటైల్ హెడ్ సాయి కృష్ణ, ఎం డి ఎస్ పి విజయ్ కుమార్, జాగ్వార్ టీఎస్, ఏపీ ఎస్సైకో హెడ్ వంశీ కృష్ణగారు, ఏపీ, టీఎస్ లైటింగ్ హెడ్ నవీన్ కుమార్, ఏ ఎస్ ఎమ్ పి. మహేష్ పాల్గొన్నారు.



# మధ్యాహ్న భోజన పథకంపై మంత్రి పయ్యావుల ఆరా...

**- విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం**

**ఉరవకొండ జనవరి 30(తెలుగు వెలుగు):** ఎలాంటి బేషజాలకు పోకుండా విద్యార్థులతో కలిసి ఆయన సహపంతి భోజనం చేశారు. రాష్ట్ర మంత్రి అయినా తాను ఎప్పటికీ ఉరవకొండకు రుణపడి ఉంటానని తెలిపారు. తాను ఉరవకొండకు మొదటి కూలిగా పనిచేస్తూ ప్రజల రుణం తీర్చుకుంటానని తెలిపారు. పట్టణంలోని పాతపేటలో ఉన్న జిల్లా పరిషత్ (సెంట్రల్) ఉన్నత పాఠశాలలో గురువారం మధ్యాహ్న భోజనాన్ని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తనిఖీ చేశారు.మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులతో కలిసి చేశారు., భోజనం ఎలా ఉంది, కోడిగుడ్లు అందిస్తున్నారా? అంటూ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. నాణ్యత ప్రమాణాలకు త్రిలోధకాలిస్తే తగ్గేదే లేదంటూ హెచ్చరించారు.



# ప్రజలకు స్వాతంత్రాన్ని సంపాదించి పెట్టిన గొప్ప మహనీయుడు మహాత్మా గాంధీ

**● పాఠశాల కరస్పాండెంట్ రాజ్ మహమ్మద్..**



**చిట్యాల, జనవరి 30(తెలుగు వెలుగు):**జాతిపిత మహాత్మా గాంధీ గారి యొక్క 77వ వర్ధంతిని చిట్యాల మండల కేంద్రం లోని కాకతీయహైస్కూల్లో గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మహమ్మద్ రాజ్ మహమ్మద్ మాట్లాడుతూ స్వాతంత్ర సంగ్రామంలో పాల్గొని భారతదేశానికి బ్రిటిష్ వాళ్ళ క్రూర పాలన నుండి భారత ప్రజలకు స్వాతంత్రాన్ని సంపాదించి పెట్టిన గొప్ప మహనీయుడు జాతిపిత మహాత్మా గాంధీ అని అన్నారు అందుకనే విద్యార్థులారా మనమంతా జాతిపిత అడుగుజాడల్లో నడిచి అహింస సిద్ధాంతాన్ని పాటించి ప్రజాస్వామ్య భారతదేశాన్ని కాపాడుకోవాలని ఈనాటి బాలరే రేపటి బావిభారత పౌరులు మీరు ఈ సమాజానికి సేవ చేయాలి అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# ప్రజా యుద్ధ నౌక గద్దర్ పై కేంద్ర మంత్రి చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

**● యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లకొండ కుమార్**



**చిట్యాల, జనవరి 30(తెలుగు వెలుగు):** చిట్యాల మండల కేంద్రం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రజాయుద్ధ నౌక గారి పై కేంద్ర హోమ్ శాఖ సహాయక మంత్రి బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి ఆదేశాల మేరకు నిరసన కార్యక్రమం నిర్వహించి కేంద్ర మంత్రి బండి సంజయ్ దిష్టి బొమ్మ దగ్ధం చేసిన చిట్యాల మండల యూత్ కాంగ్రెస్ నాయకులు.. ఈ సందర్భంగా మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లకొండ కుమార్. మాట్లాడుతూ తన గానంతో తెలంగాణ ఉద్యమాన్ని ఉత్తేజపరిచిన ప్రజా యుద్ధ నౌక గద్దర్ అని. అన్నారు ప్రజా యుద్ధ నౌక గద్దర్ కి పద్మ శ్రీ అవార్డును ప్రకటించాలని యూత్ కాంగ్రెస్ నుంచి డిమాండ్ చేస్తున్నమని అన్నారుఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ నాయకులు బొమ్మ చంద్ర కిరణ్, గోల్కొండ నాగరాజు, అల్లంరాజు , మెరుగు వెంకటేష్, శ్రీకాంత్, సుమన్, రమణకుమార్, రాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ కమిటీలు..

**● మండల అధ్యక్షులు అల్లం రవీందర్**



**చిట్యాల, జనవరి 30(తెలుగు వెలుగు):** బిఆర్ఎస్ పార్టీ బలోపేతం చేయడమే లక్ష్యంగా గ్రామ కమిటీలను ఎన్నుకోవడం జరుగుతుందనిచిట్యాల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం రవీందర్ అన్నారుభూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకట రమణారెడ్డి ఆదేశాల మేరకుచిట్యాల మండలం ఏలేటి రామాయపల్లి గ్రామంలోనూతన గ్రామ శాఖ అధ్యక్షులుగా: నరిగె అశోక్ఉపాధ్యక్షులు: తుమ్మ మహేందర్ఏలేటి వెంకన్నప్రధాన కార్యదర్శి: గుర్రే రాజయ్యకార్యదర్శి : కంచు రవీందర్ కోశాధికారి : ఉమ్మనవేని రాజుకార్యవర్గ సభ్యులు కొత్తూరు మహేందర్ ఏలేటిసురేందర్ ఉమ్మనైన రాజయ్య కొత్తూరు కొండల్ రెడ్డి యూత్ కమిటీ అధ్యక్షులు : ఉమ్మన వేణి కుమార్ఉపాధ్యక్షులు కంచు మహేష్:ప్రధాన కార్యదర్శి కొడారిబాలకృష్ణ: ను ఎన్నుకోవడం జరిగిందని మండల పార్టీ అధ్యక్షులు తెలిపారుఈ కార్యక్రమంలో నాయకులు పిట్ట సురేష్ మండల ప్రధాన కార్యదర్శి ఏరుకొండరాజేందర్ గౌడ్ మడికొండ రవీందర్రావుయూత్ మండల అధ్యక్షులు తౌటం నవీన్ ఏలేటి రాజు మర్రి నరేష్ మాజీ మార్కెట్ డైరెక్టర్ దామెరరాజ్ కుమార్ పెరుమాండ్ల రవీందర్ గౌడ్. ఆరేపెల్లి సమయ్య చిలుముల. రమణాచారి.నాయకులు తదితరులు పాల్గొన్నారు

# బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ వర్ధంతి

**కరీంనగర్,జనవరి 30(తెలుగు వెలుగు):** కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి లు పీవీ రాజ్ కుమార్, బెతి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ఆవరణలోని జాతి పిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం గాంధీ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళు లర్పించారు. అనంతరం సీనియర్ న్యాయవాదులు పెంచాల ప్రభాకర్ రావు, ఆర్ దేవేందర్ రెడ్డి, కల్లె పల్లి లక్ష్మయ్య, పెంచాల లక్ష్మన్ రావు, ఆర్ ప్రభాకర్, గంజి స్వరాజ్ బాబు, బెతి మహేందర్ రెడ్డి లు మాట్లాడుతు అహింసా మార్గంలో భారత దేశానికి స్వాతంత్రం సాధించి పెట్టిన మహనీయులు గాంధీజీ అని, ప్రతి ఒక్కరూ గాంధీ మహాత్మున్ని ఆదర్శంగా తీసుకోవాలి ,గాంధీజీ చూపిన బాటలో నేటితరం నడస్తు అయన ఆశయాలను కొనసాగించాలి ,సత్యం,అహింస సిద్ధాంతాల ద్వారా ప్రపంచానికి శాంతి సందేశాన్ని అందించిన మహనీయుడు.జాతి వివక్షతకు వ్యతిరేకంగా పోరాడిన ప్రపంచ గొప్ప యోధుడనీ కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు పర్లపల్లి వేణుగోపాల్, తూమికి పవన్ కుమార్, కె అజయ్ చక్రవర్తి, కొత్త ప్రకాశ్, దాసరి రాంరెడ్డి, బి శివ కుమార్, కె కొత్తకొండ పర్శరామ్ , ఎం ప్రతాప్, రమణ రెడ్డి, అవినాశ్ రెడ్డి తదితరుల పాల్గొన్నారు.



# రైల్వే డిఆర్ఎంను కలిసిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

**● కాజీపేటలో నూతన బస్టాండ్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేసిన ఎంపి ● 1 ఎకరం రైల్వే భూమిని TSRTC బస్టాండ్ నిర్మాణానికి కేటాయించాలని అభ్యర్థించిన ఎంపి**



**హనుమకొండ, జనవరి 30(తెలుగు వెలుగు):**సికింద్రాబాద్ రైల్ నిలయంలో దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ భరతేష్ కుమార్ గారిని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. కాజీపేట ఆవరణలో నూతన బస్ స్టాండ్ నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. విస్తృతమైన రైల్వే కనెక్షన్లలో కీలకమైన జంక్షన్ కాజీపేట అన్నారు. ప్రతిరోజూ వేలాది మంది ప్రయాణికులకు సేవలు అందిస్తుందని తెలిపారు. ప్రయాణికులు రైలు ప్రయాణాల తర్వాత వారి గ్రామాలకు చేరుకోవడానికి %=ఞ% బస్సులపై ఆధారపడతారని, ఇక్కడ నూతన బస్టాండ్ ఏర్పాటు చేస్తే వ్యాపారవేత్తలు, ఉద్యోగులు, విద్యార్థులు మరియు చిన్న తరహా పరిశ్రమల వారి రోజువారీ ప్రయాణానికి చాలా ఉపయోగకరంగా ఉంటుందని తెలియజేసారు. ఇటీవల %ూణ=వీ%, జిల్లా కలెక్టర్, మున్సిపల్ అధికారులు మరియు %=ఞ% రీజనల్ మేనేజర్తో కలిసి కాజీపేట రైల్వేస్టేషన్ సమీపంలో ఖాళీగా ఉన్న రైల్వే భూమిని గుర్తించడం జరిగిందని పేర్కొన్నారు. కాజీపేటలో బస్ స్టేషన్ నిర్మాణానికి కూడా రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా కాజీపేట బస్టాండ్ నిర్మించాలని ప్రజలు కోరుతున్న గత ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు . కాజీపేట బస్టాండ్ నిర్మాణానికి కాజీపేట రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న 1ఏకార రైల్వే భూమిని %ూ=ఞ% కి కేటాయించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా రైల్వే సికింద్రాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ భరతేష్ కుమార్ సానుకూలంగా స్పందిస్తూ రైల్వే బోర్డుకి ప్రతిపాదనలను పంపుతున్నామని తెలిపారు.

# హన్మకొండ డిఐఓకు వినతి పత్రం ఇచ్చిన ప్రైవేట్ జూనియర్ కాలేజీ యాజమాన్యం

**● ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షల్లో సీసీ కెమెరాలను రద్దు చేయాలి**



**హనుమకొండ,జనవరి 30(తెలుగు వెలుగు):** హనుమకొండ డిఐఓ కార్యాలయం లో హనుమకొండ డిఐఓ గోపాల్ కి వరంగల్ ప్రైవేట్ జూనియర్ కాలేజ్ యాజమాన్య ప్రతినిధులు కలసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఫిబ్రవరి 3 నుండి జరిగే ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు సీసీ కెమెరాలు పర్యవేక్షణలో జరపాలని ఇంటర్ బోర్డు కొత్త నిబంధనలు పెట్టడం జరిగింది అని, దీని వలన ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు వ్రాసే విద్యార్థులు మానసిక ఆందోళనకు గురవుతారని అన్నారు. ఇంజనీరింగ్, మెడికల్, డిగ్రీ, పీజీ ప్రాక్టికల్లో సీసీ కెమెరాల నిబంధన లేదని, కేవలం ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలో సీసీ కెమెరాలు పెట్టడం ద్వారా విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారని, కావున ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షల్లో సీసీ కెమెరా నిబంధన ఎత్తివేయాలని హనుమకొండ డిఐఓ గోపాల్ కి ప్రైవేట్ జూనియర్ కాలేజీ యాజమాన్య ప్రతినిధులు బృందం వివరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ప్రైవేట్ జూనియర్ కాలేజి అసోసియేషన్ అధ్యక్షులు వద్దిరాజు సత్యనారాయణ రెడ్డి, సభ్యులు షైన్ కుమార్, వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, పెంతల అశోక్ రెడ్డి, జక్కుల రాజు, లెక్కల రాజిరెడ్డి, సురేందర్ రెడ్డి, జనగాం శివ, కందకట్ల నరేందర్, ఐలి కర్ణాకర్, సందీప్, జయపాల్ రెడ్డి డబ్బటా మహేష్, వెంకట్, కనకరాజు, బిక్షపతి, శ్రీరామ్ రెడ్డి, తిరుపతి రెడ్డి, ఇంద్రసేన రెడ్డి, రుక్మాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైద్య రంగానికి కాంగ్రెస్ పెద్దపీట

**● ధర్మసాగర్ మండలానికి కొత్త 108 అంబులెన్స్‌ను మంజూరు చేయించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి**






**హనుమకొండ, జనవరి 30(తెలుగు వెలుగు):** పేదలకు వైద్య సేవలు అందించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, దీని ఫలితంగా పేదలకు నాణ్యమైన వైద్యం అందుతుందని మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. గురువారం ధర్మసాగర్ మండలంలో ఉన్న 108 అంబులెన్సు వాహనం తరచూ రిపేర్లకు వస్తూ బాధితులకు వైద్య సేవలు అందించడంలో ఇబ్బందులు ఎదురవుతుండడంతో పాత అంబులెన్సు స్థానంలో నూతన 108 అంబులెన్స్ వాహనాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి మంజూరు చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ధర్మసాగర్ మండల పరిధిలోని ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అవసరమైనప్పుడు సత్వరమే అంబులెన్స్?? సేవలను అందించేందుకు నూతన 108అంబులెన్సు వాహనాన్ని మంజూరు చేయించినట్లు వెల్లడించారు. నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నిష్ణాతులైన వైద్యులను నియమించారని తెలిపారు. ప్రతి పీ హెచ్ సీ లో అన్ని సౌకర్యాలు ఉన్నాయని ప్రజలకు కావలసిన మందులు ప్రత్యేకించి మెయిల్, ఫిమేల్ వార్డులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలకు మరిన్ని వైద్య సేవలు అందించడానికి త్వరలో వంద పడకల ఆసుపత్రిని నిర్మించుకోబోతున్నామని పేర్కొన్నారు. ఆర్టీసీ ఆధీనంలో ఉన్న నాలుగు ఎకరాల భూమిని ఆస్పత్రికి కేటాయించాలని కోరగా సీఎం రేవంత్ రెడ్డి మంజూరు ఇచ్చారని తెలియజేశారు. వంద పడకల ఆసుపత్రి అందుబాటులోకి వస్తే నియోజకవర్గం లోని పేద ప్రజలకు మరిన్ని మెరుగైన వైద్య సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఎమ్మెల్యే తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో మొత్తం తొమ్మిది ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయని త్వరలో మరో 3 ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలను అందుబాటులోకి వస్తాయని వెల్లడించారు.అడిగిన వెంటనే నూతన అంబులెన్సు వాహనాన్ని మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజానర్సింహాకి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**- మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్**

**- సీరోల్ మండల అధ్యక్షులు కొండపల్లి కరుణాకర్ రెడ్డి**



**సీరోల్, జనవరి 30(తెలుగు వెలుగు):** మండలం చింతపల్లి గ్రామంలో డోర్నకల్ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ ఆదేశానుసారంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండపల్లి కరుణాకర్ రెడ్డి మహబూబాద్ మార్కెట్ చైర్మన్ ఇస్లావతు సుధాకర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బోడ రమేష్ చింతపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు జెరిపోతుల మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేయడం జరిగింది. సొసైటీ డైరెక్టర్ భూక్యా సైదులు కాంగ్రెస్ పార్టీ నాయకులు చెవుల నరేష్ సీతారాములు పామర్తి నవీన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# మండల స్థాయిలో ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్

**టీచర్స్ ఫోరం జిల్లా కోశాధికారి వెంపటి విజయ్ రాజ్**



**కురవి, జనవరి 30(తెలుగు వెలుగు):** ఎఫ్ పి ఎస్ టి (ఫోరం ఆఫ్ ఫిజికల్ సైన్స్ టీచర్స్) , తెలంగాణ వారు పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించే ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ మండల స్థాయి కురవి మండలం లో రేపు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కురవిలో రేపు అనగా 31.01.2025 మధ్యాహ్నం 1:30 నిమిషాలకు జరుగును. కురవి మండలంలోని అన్ని పాఠశాలల నుండి పాఠశాల స్థాయిలో ప్రథమంగా వచ్చిన టాప్ ముగ్గురు విద్యార్థులు రేపు మండల స్థాయి పరీక్షలో పాల్గొనాలని కురవి ముండల ఇన్చార్జి ముత్యాల శ్రీధర్ తెలిపారు. రేపు మండల స్థాయిలో గెలుపొందిన టాప్ ముగ్గురు విద్యార్థులు 04.02.2025 న జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ లో పాల్గొనవచ్చునని ఫిజికల్ సైన్స్ టీచర్స్ ఫోరం జిల్లా కోశాధికారి వెంపటి విజయ్ రాజ్ తెలిపారు.

# రైల్వే డిఆర్ఎంను కలిసిన ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి, ఎంపీ కావ్య





**హనుమకొండ,జనవరి 30(తెలుగు వెలుగు):** హైదరాబాద్ సికింద్రాబాద్ లోని. రైల్వే భవన్ లో రైల్వే డిఆర్ఎం బర్తేష్ కుమార్ జైన్ ని అడిషనల్ డి ఆర్ ఎం గోపాలన్ ప్రంజన్ తో వరంగల్ పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కలిశారు. ఇటీవలే కాజీపేట రైల్వే స్టేషన్ ఆవరణలో నూతన బస్ స్టేషన్ నిర్మాణం కోసం రైల్వే అధికారులు పరిశీలించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా రైల్వే అధికారుల నివేదికను పునః పరిశీలించి వీలైనంత త్వరగతిన బస్ స్టేషన్ నిర్మాణానికి స్థలాన్ని ఎంపిక చేయాలని కోరారు ఎమ్మెల్యే, ఎంపీ రైల్వే డిఆర్ఎం సానుకూల దృక్పథంతో స్పందించి రైల్వే బోర్డ్ కి ప్రతిపాదనలను పంపుతున్నామని తెలిపారు.

# పరామర్శించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**గంగాధర, జనవరి 30(తెలుగు వెలుగు):** ధర్మపురి నియోజకవర్గ సామాజిక ఉద్యమకారులు(కాంగ్రెస్ నాయకులు) గజ్జల స్వామి భార్య గజ్జల వసంత Ex.ZPTC పెగడపల్లి గారు అనారోగ్య కారణాలతో ఇటీవల మరణించినందున పెగడపల్లిలోని వారి స్వగృహంలో గజ్జల స్వామి ని పరామర్శించి వారికి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



# సచిన్‌తో సమానంగా స్టీవ్ స్మిత్.. చూస్తుండగానే రేంజ్ మారిపోయింది



ప్రస్తుత క్రికెట్‌లో ఫ్యాబ్-4లో ఒకడిగా ఫుల్ క్రేజ్ సంపాదించాడు ఆస్ట్రేలియా సీనియర్ బ్యాటర్ స్టీవ్ స్మిత్. విరాట్ కోహ్లీ, కేన్ విలియమ్సన్, జో రూట్‌తో పాటు ఈ జనరేషన్‌లో అత్యుత్తమ బ్యాటర్‌గా అతడు ప్రశంసలు అందుకుంటున్నాడు. లెగ్ స్పిన్నర్‌గా ఇంటర్నేషనల్ క్రికెట్‌లోకి ఎంట్రీ ఇచ్చిన స్మిత్.. ఆ తర్వాత బ్యాట్‌తో ఆకట్టుకుంటూ ఇప్పుడు ఏకంగా లెజెండ్ స్థాయిని అందుకునే దిశగా వడివడిగా పరుగులు పెడుతున్నాడు. ముఖ్యంగా టెస్టు క్రికెట్‌లో పరుగుల వరద పారిస్తూ దిగ్గజాల సరసన చోటు దక్కించుకుంటున్నాడు. అలాంటోడు తాజాగా మరో అరుదైన ఘతతను అందుకున్నాడు. అదేంటో ఇప్పుడు చూద్దాం..అరుదైన క్లబ్‌లో చోటు!శ్రీలంకతో జరుగుతున్న గాలె టెస్టులో స్టీవ్ స్మిత్ 10 వేల పరుగుల మైలురాయిని చేరుకున్నాడు. ఈ క్లబ్‌లో స్థానం దక్కించుకున్న 15వ బ్యాటర్‌గా అతడు అరుదైన ఘనత సాధించాడు. 10 వేల పరుగుల మార్క్‌ను అందుకునేందుకు స్మిత్‌కు 205 ఇన్నింగ్స్‌లు పట్టాయి. పది వేల పరుగులను అందుకున్న 3వ అత్యంత వేగవంతమైన బ్యాటర్‌గా అతడు నిలిచాడు. ఈ లిస్ట్‌లో ఆ దేశానికి చెందిన పంటర్ రికీ పాంటింగ్ (194 ఇన్నింగ్స్‌లు) టాప్ ప్లేస్‌లో ఉన్నాడు. ఆ తర్వాత స్థానంలో బ్యాటింగ్ గ్రేట్ సచిన్ టెండూల్కర్ (200 ఇన్నింగ్స్‌లు) రెండో స్థానంలో ఉన్నాడు.కొత్త రికార్డులు ఖాయం!లంకతో జరుగుతున్న టెస్ట్‌లో 104 పరుగుల స్టన్నింగ్ నాక్‌తో మెరిశాడు స్మిత్. ఇది అతడి కెరీర్‌లో 35వ సెంచరీ కావడం విశేషం. కెరీర్‌లో టెస్టుల్లో 205 ఇన్నింగ్స్‌లు ముగిసే సమయానికి అత్యధిక సెంచరీలు బాదిన బ్యాటర్ల జాబితాలో సచిన్ (35 సెంచరీలు) సరసన స్మిత్ చోటు దక్కించుకున్నాడు. ఈ లిస్ట్‌లో కూడా పాంటింగ్ డామినేషన్ నడుస్తోంది. అతడు 36 సెంచరీలతో అగ్రస్థానంలో ఉన్నాడు. ఇంకొన్నేళ్లు నిలకడగా ఆడితే ఈ రికార్డులన్నీ తుడిచిపెట్టేసి.. సరికొత్త రికార్డులను స్మిత్ సెట్ చేయడం ఖాయం. చూస్తుండగానే స్మిత్ తక్కువ వ్యవధిలో టెస్టుల్లో ఈ స్థాయికి చేరుకోవడం నమ్మశక్యం కావడం లేదని నెటిజన్స్ అంటున్నారు. కాగా, లంకతో మొదటి టెస్ట్ తొలి రోజు ఆట ముగిసేసరికి ఆసీస్ 2 వికెట్లకు 330 పరుగులతో ఉంది. స్మిత్ (104 నాటౌట్)తో పాటు ఉస్మాన్ ఖవాజా (147 నాటౌట్) క్రీజులో ఉన్నారు.

# ప్రపంచ రికార్డుకు అడుగు దూరంలో తిలక్.. ఆజామూ నీకు మూడింది



భారత యువ తరంగం తిలక్ వర్మ మ్యాచ్ మ్యాచ్‌కు మరింత ఇంప్రూవ్ అవుతున్నాడు. పొట్టి ఫార్మాట్‌లో వరుసగా నమ్మశక్యం కాన్ని నాక్స్ ఆడుతూ అందరితో శభాష్ అనిపించుకుంటున్నాడు. 107 నాటౌట్, 120 నాటౌట్, 19 నాటౌట్, 72 నాటౌట్.. గత ఐదు ఇన్నింగ్స్‌ల్లో తిలక్ స్కోర్లు ఇవి. భారీ ఇన్నింగ్స్‌లతో టీమిండియా గెలుపులో కీలక పాత్ర పోషిస్తున్నాడతను. యాంకర్ ఇన్నింగ్స్‌లు ఆడుతూనే.. అవసరమైన సమయంలో తనలోని హిట్టింగ్ రాక్షసుడ్ని బయటకు తీసుకొస్తున్నాడు. భారీ షాట్లతో ప్రత్యర్థుల నుంచి మ్యాచ్‌ను లాగేసుకుంటున్నాడు. అద్భుతమైన బ్యాటింగ్‌తో పాత రికార్డులకు పాతర పెడుతున్నాడు. అలాంటోడు ఓ అరుదైన ఘనతకు అడుగు దూరంలో నిలిచాడు. అదేంటో ఇప్పుడు చూద్దాం..హెడ్‌ను దాటేయాలి!ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ తాజాగా టీ20 ర్యాంకింగ్స్ ప్రకటించింది. బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో కంగారూ ఓపెనర్ ట్రావిస్ హెడ్ (832 రేటింగ్ పాయింట్లు) అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. హైదరాబాదీ తిలక్ వర్మ (832 రేటింగ్ పాయింట్లు) ఒక స్థానం మెరుగుపర్చుకొని రెండో స్థానంలో నిలిచాడు. అంతకంటే ముందు ఆ ప్లేస్‌లో ఉన్న ఇంగ్లండ్ విధ్వంసక ఓపెనర్ ఫిల్ సాల్ట్‌ను అతడు వెనక్కి నెట్టాడు. టాప్ ప్లేస్‌కు చేరుకోవాలంటే హెడ్‌ను అతడు వెనక్కి నెట్టాల్సి ఉంటుంది. ఇద్దరి మధ్య ఉన్న పాయింట్ల దూరం 23 మాత్రమే.వాటే చాన్స్!చాంపియన్స్ ట్రోఫీకి ముందు భారత్ ఆడే ఆఖరి టీ20 సిరీస్ ఇంగ్లండ్‌తోనే. ఈ సిరీస్‌లో మరో 2 మ్యాచులు మిగిలి ఉన్నాయి. ఈ రెండింట్లో అతడు బిగ్ నాక్స్ ఆడితే హెడ్‌ను దాటిపోవడం ఖాయం. అప్పుడు టాప్ ప్లేస్‌కు చేరుకుంటాడు. అదే జరిగితే అత్యంత చిన్న వయసులో టీ20 ర్యాంకింగ్స్‌ల్లో అగ్రస్థానానికి చేరుకున్న బ్యాటర్‌గా పాకిస్థాన్ స్టార్ బాబర్ ఆజం పేరిట ఉన్న రికార్డు బద్దలవడం ఖాయం. బాబర్ 23 ఏళ్ల 105 రోజుల వయసులో 2018లో టీ20ల్లో టాప్ ర్యాంక్ సాధించాడు. అదే తిలక్ విషయానికొస్తే.. ప్రస్తుతం అతడి వయసు 22 ఏళ్ల 82 రోజులు. ఒకవేళ అతడు త్వరలో టాప్ ర్యాంక్‌కు చేరుకుంటే పొట్టి ఫార్మాట్ ర్యాంకుల్లో అతిపిన్న వయసులో ఆ ఫీట్ నమోదు చేసిన బ్యాటర్‌గా వరల్డ్ రికార్డ్ క్రియేట్ అవుతుంది. ఇది తెలిసిన నెటిజన్స్.. ఆజామూ నీ రికార్డుకు మూడింది అంటూ బాబర్‌ను ట్రోల్ చేస్తున్నారు.

# పరువు కాపాడిన తిలక్-వరుణ్.. సీనియర్లను నమ్ముకుంటే అంతే సంగతులు



ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్‌కు సంబంధించిన ఏ విషయమైనా భారత్ హవా మామూలుగా ఉండదు. ఐసీసీ టీమ్స్ గానీ అవార్డులు గానీ ర్యాంకింగ్స్ గానీ ఎందులోనైనా టీమిండియా రుబాబు చూపిస్తూ ఉంటుంది. సచిన్ టెండూల్కర్ ఎరా నుంచి విరాట్ కోహ్లీ జమానా వరకు ఇది చూస్తూనే ఉన్నాం. అయితే గత కొన్ని నెలలుగా ఐసీసీ ర్యాంకింగ్స్‌లో భారత్ ప్రభావం తగ్గిపోతూ వస్తోంది. సీనియర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఒక ఫార్మాట్ నుంచి తప్పుకోవడం.. మిగిలిన రెండు ఫార్మాట్లలో విఫలమవుతుండటంతో మన టీమ్ ర్యాంకింగ్స్‌లో వెనుకబడుతోంది. అయితే టెన్షన్ అక్కర్లేదంటూ మెరుపులా దూసుకొచ్చారు యువ ఆటగాళ్లు. వాళ్లు ఎవరో ఇప్పుడు చూద్దాం..

దూసుకొచ్చిన వరుణ్!ఐసీసీ తాజాగా ప్రకటించిన టీ20 ర్యాంకింగ్స్‌లో భారత్ సత్తా చాటింది. మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి ఏకంగా 25 స్థానాలు మెరుగుపర్చుకొని 5వ స్థానంలో నిలిచాడు. ఇంగ్లండ్‌తో మూడో టీ20లో 24 రన్స్ ఇచ్చి 5 వికెట్లు పడగొట్టడం అతడికి ప్లస్ అయింది. తాజా టీ20 బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో ఇంగ్లీష్ స్పిన్నర్ ఆదిల్ రషీద్ (718 పాయింట్లు) టాప్‌లో నిలిచాడు. అతడి తర్వాతి స్థానాల్లో వరుసగా వెస్టిండీస్ స్పిన్నర్ అకీల్ హొసేన్ (707 పాయింట్లు), శ్రీలంక స్టార్ వనిందు హసరంగ (698 పాయింట్లు), కంగారూ స్పిన్నర్ ఆడమ్ జంపా (694 పాయింట్లు), వరుణ్ చక్రవర్తి (679 పాయింట్లు) నిలిచారు. టాప్-5లో నిలవడం వరుణ్‌కు ఇదే ఫస్ట్ టైమ్. తద్వారా కెరీర్ బెస్ట్ ర్యాంక్‌ను అతడు నమోదు చేసినట్లయింది.తిలక్ హవా!ఇంగ్లండ్ స్టార్ పేసర్ జోఫ్రా ఆర్చర్ బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో 13 స్థానాలు ఎగబాకి ఆరో ర్యాంకు సాధించాడు. టాప్-5లో మాత్రం మొత్తం స్పిన్నర్లే ఉండటం గమనార్హం. ఇక, టీ20 బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో ఆస్ట్రేలియా ఓపెనర్ ట్రావిస్ హెడ్ ఫస్ట్ ప్లేస్‌లో ఉన్నాడు. హైదరాబాదీ తిలక్ వర్మ ఒక స్థానం మెరుగుపర్చుకున్నాడు. ఫిల్ సాల్ట్‌ను వెనక్కి నెట్టి అతడు ఏకంగా 2వ ర్యాంక్‌లో నిలిచాడు. సూర్యకుమార్ యాదవ్, జోస్ బట్లర్ నాలుగు, ఐదు స్థానాల్లో కొనసాగు తున్నారు. ర్యాంకింగ్స్‌లో అటు బ్యాటింగ్‌లో తిలక్.. ఇటు బౌలింగ్‌లో వరుణ్ సత్తా చాటడంతో సీనియర్లను నమ్ముకుంటే లాభం లేదని.. ఇక యంగ్‌స్టర్స్ మీద భారం పెట్టాలనే అభిప్రాయాలు సోషల్ మీడియాలో వ్యక్తం అవుతున్నాయి.

# సంజూ కెరీర్ ఫినిష్.. ఒక్క షాట్ ఎంత పని చేసింది




బ్యాటర్ల కెరీర్ స్పాన్ పెద్దగా ఉంటుంది. హ్యాండ్ అండ్ ఐ కోఆర్డినేషన్ సరిగ్గా ఉన్నన్ని రోజులు వాళ్లు గేమ్‌లో కంటిన్యూ అవ్వొచ్చు. అయితే కెరీర్ పొడిగించుకోవాలంటే ఎప్పటికప్పుడు తప్పుల్ని సరిదిద్దుకుంటూ ఉండాలి. బలహీనతలను అధిగమిస్తూ పోతేనే సుదీర్ఘ కాలం ఆటలో కొనసాగొచ్చు. ఒకవేళ వీక్‌నెస్‌ను దాటడంలో ఫెయిలైతే మాత్రం కెరీర్ క్లోజ్ అనే చెప్పాలి. టీమిండియా ఓపెనర్ సంజూ శాంసన్ పరిస్థితి ఇప్పుడు అలాగే ఉంది. ఒక షాట్ అతడి ఖేల్ ఖతం చేసేలా కనిపిస్తోంది. మరి.. ఏంటా షాట్? అనేది ఇప్పుడు చూద్దాం.. టార్గెట్ చేసి మరీ..!ఇంగ్లండ్‌తో జరుగుతున్న టీ20 సిరీస్‌లో సంజూ శాంసన్ దారుణంగా విఫలమవుతున్నాడు. మెరుపు ఆరంభాలతో అపోజిషన్ టీమ్‌ను బ్యాక్ సీట్‌లోకి నెట్టే సంజూ.. ఇప్పుడు బంతిని బాదలేక చేతులెత్తేస్తున్నాడు. షార్ట్ పిచ్ డెలివరీస్‌తో అతడి పని పడుతున్నారు ఇంగ్లండ్ బౌలర్లు. 26, 5, 3.. గత మూడు ఇన్నింగ్స్‌ల్లో విధ్వంసక ఓపెనర్ బ్యాట్ నుంచి వచ్చిన పరుగులు ఇవి. షార్ట్ పిచ్ బంతులతో ఈ మూడుమార్లూ అతడ్ని దొరకబుచ్చుకున్నాడు జోఫ్రా ఆర్చర్. ఆఫ్ సైడ్‌లో మిడిల్ లెంగ్త్‌లో సంజూ తలను టార్గెట్ చేసుకొని బౌన్సర్లు వేసి ఫలితం రాబడుతున్నాడు ఇంగ్లీష్ పేసర్.ఆర్చర్ ఉచ్చుకు బలి!ఆర్చర్ వేస్తున్న బౌన్సర్లను అటు డిఫెన్స్ చేయలేక ఇటు షాట్స్‌గా మలచలేక వికెట్ పారేసుకుంటున్నాడు సంజూ. బ్యాట్ ఝుళిపించడానికి కావాల్సిన ఎలివేషన్ దొరక్కపోవడం, బ్యాట్ ఊపేందుకు అవకాశం ఇవ్వకుండా టార్గెట్ చేసి బంతులు వేయడంతో అతడికి ఏం చేయాలో పాలుపోవడం లేదు. ఈ వైఫల్యం నుంచి బయటపడేందుకు సిమెంట్ పిచ్ మీద ప్రాక్టీస్ చేస్తున్నాడట సంజూ. ప్లాస్టిక్ బాల్‌తోనూ సాధన చేస్తున్నాడట. అయితే అతడు ఇలాగే ఫెయిలైతే ఓపెనర్ బెర్త్ పోవడం ఖాయమనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. వరుస చాన్సుల్ని మిస్ చేసుకుంటే పర్మినెంట్ ప్లేస్ కాదు కదా.. ఉన్న స్థానం కూడా పోతుందని సోషల్ మీడియాలో నెటిజన్స్ హెచ్చరిస్తున్నారు.

షాట్ బాల్‌ను బౌండరీలకు తరలించే పుల్ షాట్‌ను అతడు సరిగ్గా వాడకపోతే అతడి కెరీర్ ఫినిష్ అవుతుందని వార్నింగ్ ఇస్తున్నారు. మరి.. చివరి రెండు టీ20ల్లోనైనా ఈ బలహీనతను శాంసన్ అధిగమిస్తాడేమో చూడాలి.

# ఇంత పొగరు అవసరమా హార్దిక్.. ఆల్‌రౌండర్‌కు స్ట్రాంగ్ వార్నింగ్



టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా ఇప్పుడు కొత్త కాంట్రవర్సీలో ఇరుక్కున్నాడు. ఒక్క పనితో అటు క్రిటిక్స్, ఇటు సీనియర్ క్రికెటర్లకు టార్గెట్‌గా మారాడు పాండ్యా. రాజ్‌కోట్ వేదికగా ఇంగ్లండ్‌తో జరిగిన మూడో టీ20లో భారత బ్యాటింగ్ సమయంలో యువ బ్యాటర్ ధృవ్ జురెల్‌తో అతడు ప్రవర్తించిన తీరు వివాదాస్పదంగా మారింది. దీంతో పాండ్యాకు ఇంత పొగరు ఎందుకు? రుబాబు తగ్గించుకో అంటూ విమర్శలు వస్తున్నాయి. అసలు పాండ్యా చేసిన తప్పేంటి? అతడు ఇంతలా వార్తల్లోకి ఎక్కడానికి కారణం ఏంటి? అనేది ఇప్పుడు చూద్దాం..ఆ మాత్రం నమ్మకపోతే ఎలా?రాజ్‌కోట్ మ్యాచ్‌లో భారత్ 26 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ఇంగ్లండ్ సంధించిన 171 పరుగుల లక్ష్యాన్ని ఛేదించడంలో విఫలమైంది సూర్య సేన. 20 ఓవర్లు ఆడి 145 పరుగులకే పరిమిత మైంది. ఒకదశలో మ్యాచ్ మనదేనని అంతా అనుకున్నారు. హార్దిక్ పాండ్యా (40) క్రీజులో ఉండటంతో గెలుపు తీరాలకు చేరు స్తాడని భావించారు. కానీ అతడి ఔట్‌తో మ్యాచ్ పూర్తిగా ప్రత్యర్థి జట్టు చేతుల్లోకి వెళ్లిపోయింది. అయితే టీమిండియా ఇన్నింగ్స్ సమయంలో 18వ ఓవర్‌లో పాండ్యా సింగిల్ తీసేందుకు నిరాకరిం చడం, జురెల్ మీద నమ్మకం ఉంచకపోవడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

ఎందుకిలా చేశాడు?భారత ఇన్నింగ్స్ 18వ ఓవర్ ఆఖరి బంతిని స్క్వేర్ లెగ్ బౌండరీ దిశగా తరలించాడు జురెల్. అయితే నాన్ స్ట్రయికింగ్ ఎండ్‌లో ఉన్న హార్దిక్.. కనీసం సింగిల్ తీసేందుకు కూడా నిరాకరించాడు. ఈజీగా 2 పరుగులు రావాల్సిన చోట.. ఒక్క పరుగు కూడా తీయలేదు. తర్వాతి ఓవర్‌లో తాను స్ట్రయిక్ తీసుకొని భారీ షాట్లు కొడదామని భావించిన పాండ్యా.. జురెల్‌ను క్రీజులోనే ఆపేశాడు. దీంతో అంతా షాకయ్యారు. రన్‌రేట్ పెరిగిపోయిన వేళ ఒక్కో పరుగు కీలకంగా మారిన తరుణంలో హార్దిక్ అలా చేయడం ఎవరికీ అర్థం కాలేదు.

హార్దిక్.. కాస్త తగ్గు!సింగిల్ నిరాకరించిన హార్దిక్..

తర్వాతి ఓవర్‌లో జేమీ ఓవర్టన్ బౌలింగ్‌లో జోస్ బట్లర్‌కు క్యాచ్ ఇచ్చి ఔట్ అయ్యాడు. ఆ తర్వాత మరింత ఒత్తిడి పెరగడంతో జురెల్ కూడా భారీ షాట్‌కు వికెట్ పారేసుకున్నాడు. దీంతో పాండ్యాపై విమర్శలు వస్తున్నాయి. జురె ల్‌ను అతడు నమ్మలేదని.. ఓటమి కంటే కూడా యంగ్ బ్యాటర్‌తో పాండ్యా వ్యవహరించిన తీరు బాధాకరంగా ఉందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. అతడు కూడా స్పెషలిస్ట్ బ్యాటర్ అ ని.. తానే అందరికంటే తోపు అనే భావన మంచిది కాదనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. క్రికెట్ టీ మ్ గేమ్ అని.. ఒకర్నొకరు నమ్మకుంటే విజయాలు రావని సోషల్ మీడియాలో నెటిజన్స్ కామె ంట్స్ చేస్తున్నారు. ఇంత పొగరు అక్కర్లేదు.. కాస్త తగ్గు అంటూ పాండ్యాకు వార్నింగ్ ఇస్తున్నారు.

# ఓపెన్ ఏఐపై కాపీరైట్ దావా.. పరిరక్షణ కోసం ప్రయత్నాలు



టెక్నాలజీపై ఫుల్ క్రేజ్ కొనసాగుతున్న నేపథ్యంలో, తాజాగా భారతదేశంలో తీవ్ర వివాదంలో చిక్కుకుంది. కీలక మీడియా సంస్థలు, వార్తా సంస్థలు, పుస్తక ప్రచురణకర్తలు తమ కాపీరైట్ హక్కుల పరిరక్షణ కోసం పై కాపీరైట్ వ్యాఖ్యాలను దాఖలు చేశాయి. ఈ సమయంలో భారతదేశంలో పై న్యాయపరమైన పోరాటం కొనసాగుతోంది. 2023లో ఇప్పటికే కొంతమంది సంగీతకారులు, కళాకారులు, వార్తా సంస్థలు పుస్తక ప్రచురణకర్తల నుంచి వ్యాజ్యాలను ఎదుర్కొంటుంది.కంటెంట్ స్వాధీనంఈ కేసులు కాపీ చేసిన కంటెంట్ అనుమతులేకుండా తీసుకుంటుందని చెబుతున్నారు. ఈ వివాదం దేశంలో ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఎందుకంటే పెద్ద వ్యాపారాలు, సృజనాత్మక వ్యక్తులు, మీడియా సంస్థలు తమ హక్కులను కాపాడుకోవడానికి పోరాడుతున్నాయి. ఈ విషయంపై తాజాగా భారత్‌లోని ప్రముఖ బిలియనీర్లైన గౌతమ్ అదానీ, ముఖేష్ అంబానీ నేతృత్వంలోని మీడియా కంపెనీలు కూడా చేరాయి. ఈ దావాలో ఆన్‌లైన్‌లో కంటెంట్ స్క్రాపింగ్ చేస్తుందని చెబుతున్నారు. ఆ కంటెంట్ స్వాధీనం చేసుకోవడాన్ని నిరోధించాలని ఆయా సంస్థలు కోరుతున్నాయి.

అంగీకారం లేకుండాగత సంవత్సరం భారతీయ వార్తా సంస్థ చేసిన వాదన ప్రకారం టెక్ కంపెనీలు చాలా వరకూ తమ ప్రచురణకర్తలతో అంగీకారం లేకుండా కంటెంట్‌ను చోరీ చేస్తున్నాయని తెలిపింది. దీని వల్ల టెక్ కంపెనీలకు భారీ ఆదాయం వస్తుందని వారు వెల్లడించారు. కానీ తమకు నష్టం వస్తున్నట్లు చెప్పారు. మరోవైపు తన వాదనలో “మేము కేవలం బహిరంగంగా అందుబాటులో ఉన్న డేటాను మాత్రమే ఉపయోగిస్తాము” అని చెబుతోంది.అయితే ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ పబ్లిషర్స్ పుస్తక ప్రకురణకర్తల పెద్ద సంస్థ, ఈ వాదనను తిరస్కరించింది. వారి ప్రకటనలో టెక్ కంపెనీలు, అనధికారికంగా ఆన్‌లైన్ లో ఉన్న కాపీలు, పుస్తకాల సారాంశాలు, విశ్లేషణలను సృష్టించి వాటిని వ్యాపారం చేయడంతో మా పరిశ్రమ తీవ్రంగా దెబ్బతింటుందన్నారు. చెందిన ప్రముఖ సంస్థలు, బ్లూమ్స్‌బరీ, పెంగ్విన్ రాండమ్ హౌస్, ఇంకా ఇతర పుస్తక ప్రచురణ సంస్థలు ఈ వాదనను సమర్థించాయి.ఈ కేసులో న్యాయవాది అమిత్ సిబల్ ఈ కేసులో పలు అంశాలను వెల్లడించారు. “మేము అభ్యంతరాలను పరిగణలోకి తీసుకుని సమాధానం ఇవ్వాలని భావిస్తున్నాము”

అని ఆయన కోర్టులో తెలిపారు. ఈ కేసు శుక్రవారానికి న్యాయవాదుల సమక్షంలో విచారణకు రాబోతోంది. భారతదేశం రెండో పెద్ద మార్కెట్ కాగా, న్యాయ వ్యవస్థ కాపీరైట్ పరిరక్షణకు కీలకమైన పద్ధతులను అభివృద్ధి చేస్తోంది. అయితే టెక్ కంపెనీల పరిధిని నిర్వచించే విధానం, కొత్త సాంకేతిక పరిజ్ఞానాలకు అను కూలంగా మారుతూ వ్యవహారాలపై ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుందో చూడాలి మరి. ఈ పరిణామాలపై ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. ముఖ్యంగా వ్యాపారాలు, సృజనాత్మక వ్య క్తులు సహా అనేక కంపెనీలు తమ హక్కుల పరిరక్షణ కోసం తమ తమ స్థానాల్లో పోరాటం చేస్తున్నారు.

# ఫిబ్రవరి 1 నుంచి ఈ యూపీఐ లావాదేవీలు రద్దు



వచ్చే నెల 1 నుంచి యూపీఐ చెల్లింపులు చేస్తున్నారా. అయితే జాగ్రత్త. ఎందుకంటే మీరు తరచుగా చేసే వివిధ చెల్లింపుల విధానాన్ని యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ మార్చేసింది. ఇప్పుడు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఫిబ్రవరి 1 నుంచి ప్రత్యేక అక్షరాలు ఉన్న అన్ని లావాదేవీలను తిరస్కరించనున్నట్లు తెలిపింది. పేమెంట్ ఎంచుకున్నప్పుడు ప్రత్యేక అక్షరాలు (ఆల్ఫాన్యూమరిక్ కాకుండా) ఉన్న లావాదేవీ ఇకపై అమల్లో ఉండవు. అంటే మీరు చెల్లింపులు చేసినప్పుడు యాప్ లావాదేవీఆల్ఫాన్యూమరిక్ రూపంలో ఉన్న వాటిలో ప్రత్యేక అక్షరాలు ఉంటే అవి తిరస్కరించబడతాయి.ఇవి మాత్రమేగత జనవరి 9న జారీ చేసిన సర్క్యూలర్‌లో సాంకేతిక వివరణలను అనుసరించి, లావాదేవీ సరైన రూపంలో ఉండాలని సూచించింది. ఇందులో కీలకంగా కేవలం ఆల్ఫాన్యూమరిక్ అక్షరాలతో మాత్రమే ఉండాలని నిర్ణయించబడింది. చెల్లింపుల వ్యవస్థలో పాల్గొనే సంస్థలు, వ్యక్తులు ఈ మార్పు ప్రకారం, అవసరమైన ఫార్మాట్‌లో ఉంచుకోవాలని సూచించారు. ఈ మార్పులన్నీ పూర్వం యూపీఐ ఫ్రేమ్‌వర్క్‌కు అనుగుణంగా ఉండటానికి, సాంకేతికంగా సరైనదిగా ఉండేలా మార్పు చేస్తున్నారు. ఇందులో భాగంగా ప్రత్యేక అక్షరాలు, పంక్చుయేషన్లు లేదా ఇతర ఎక్స్‌ట్రా అక్షరాలు అనుమతించరు.

# స్క్రిప్ట్ డిస్కషన్స్ కోసం.. వరుణ్ తేజ్-మేర్లపాక గాంధీ


చాలా కాలంగా సరైన బ్రేక్ కోసం ఎదురుచూస్తున్నాడు టాలీవుడ్ యాక్టర్ వరుణ్ తేజ్ ఈ మెగా యాక్టర్ మేర్లపాక గాంధీ దర్శకత్వంలో వీటీ15 సినిమాను ప్రకటించాడని తెలిసిందే. రీసెంట్‌గా వరుణ్ తేజ్‌కు పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ వీటీ15 ఫస్ట్ లుక్ షేర్ చేయగా వైరల్ అవుతోంది. ఇండో-కొరియన్ హారర్ కామెడీ బ్యాక్‌డ్రాప్‌లో వస్తోన్న ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి ఫొటోల రూపంలో బయటకు వచ్చింది.ప్రీ ప్రొడక్షన్ పనులు జెట్ స్పీడ్‌లో కొనసాగుతున్నాయి. వరుణ్ తేజ్ అండ్ మేర్లపాక టీం స్క్రిప్ట్ డిస్కషన్స్‌లో ఉంది. ఇంతకీ మరి వరుణ్ తేజ్ టీం ఎక్కడికెళ్లిందో తెలుసా..?. వీటీ 15 టీం ప్రస్తుతం వియత్నాంలో ఉంది. కథా చర్చలతోపాటు లొకేషన్ల వేట కూడా పూర్తి చేసిందని ఇన్ సైడ్ టాక్. అంతేకాదు మార్చి మొదటి వారం నుంచి రెగ్యులర్ షూటింగ్ షురూ కానుందని ఇన్‌సైడ్ టాక్.



వీటీ 15 ఫస్ట్ లుక్‌లో డ్రాగన్ డిజైన్ ఉన్న జాడిపై కోడ్ లాంగ్వేజ్‌తో ఉన్న క్లాత్ మంటలు అంటుకొని అనుమానాస్పదంగా కనిపిస్తుంది. సస్పెన్స్, కామెడీ ఎలిమెంట్స్‌తో కూడిన కథతో సినిమా ఉండబోతుందని ఫస్ట్ లుక్ హింట్ ఇచ్చేస్తుంది. పోస్టర్‌లో వేట హాస్యాస్పదంగా మారితే అంటూ రాసిన క్యాప్షన్ ఆసక్తిని పెంచేస్తుంది. ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌తో అసోసియేట్ అవుతూ యూవీ క్రియేషన్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది.వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్, ఎక్స్‌ప్రెస్ రాజా, ఏక్ మినీ కథ లాంటి సినిమాలతో టాలీవుడ్‌లో డైరెక్టర్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు మేర్లపాక. ఈ డైరెక్టర్ కాంపౌండ్ నుంచి వస్తున్న సినిమా కావడంతో అంచనాలతోపాటు క్యూరియాసిటీ పెరిగిపోతుంది.

# ఎన్టీఆర్‌ను కలవాలన్నదే నా కూతురి చివరి కోరిక..! సోషల్ మీడియాలో తల్లి లేఖ వైరల్..!

యంగ్ టైగర్ ఎన్టీఆర్‌కు యూత్‌లో భారీగానే ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంటుంది. ఓ వైపు సినిమాల్లో తనదైన నటనతో ఆకట్టుకుంటూనే మరో వైపు.. ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటూ అందరి మన్ననలు అందుకుంటున్నాడు. ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రిలో బెడ్‌పై ఉన్న పలువురు తమ అభిమాన నటుడిని చూడాలని, చివరిసారిగా మాట్లాడాలని ఉందంటూ తమ కోరికను వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. తాజాగా కరీంనగర్ జిల్లా హుజూరాబాద్‌కు చెందిన ఓ యువతి క్యాన్సర్‌తో బాధపడుతున్నది. చివరిసారిగా అభిమాన నటుడు అయిన ఎన్టీఆర్‌ను కలవాలని ఉందని.. ఈ మేరకు ఆయనను కలిసేలా సహాయం చేయాలని మంత్రి కోమటిరెడ్డికి ఆమె తల్లి లేఖ రాసింది. ప్రస్తుతం ఈ లేఖ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నది.వివరాల్లోకి వెళితే.. హుజూరాబాద్‌కు చెందిన స్వాతి (25) అనే యువతి క్యాన్సర్‌తో పోరాడుతుందని లేఖలో



ఆమె తల్లి రజిత పేర్కొంది. తన కూతురు బ్లడ్ క్యాన్సర్‌తో పోరాడుతుందని.. ఎన్టీఆర్‌ను కలిసి మాట్లాడడమే తన చివరి కోరిక అని వాపోయింది. నటుడిని కలిసే అవకాశం కల్పించాలని మంత్రి కోమటిరెడ్డిని రజిత కోరింది. అయితే గతంలో కౌశిక్ అనే అభిమాని క్యాన్సర్‌తో పోరాడుతున్న సమయంలో ఎన్టీఆర్ వీడియోకాల్ చేసి ధైర్యం చెప్పాడు. అలాగే, రూ.20లక్షల ఆసుపత్రి బిల్లు సైతం భరించాడు. ఇక ఎన్టీఆర్ సినిమాల విషయానికి వస్తే చివరిసారిగా కొరటాల శివ దర్శకత్వంలో వచ్చిన 'దేవర'లో నటించాడు. బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించింది. ప్రస్తుతం ఎన్టీఆర్ బాలీవుడ్‌లో 'వార్-2' మూవీలో నటిస్తున్నాడు. ఈ మూవీ ఏడాది ఆగస్టులో విడుదల కానున్నది. అలాగే, దేవర-2తో చేయనున్నాడు.

# విల్లు ఎక్కుపెడుతూ డప్పు వాయించిన పవన్ కల్యాణ్

టాలీవుడ్ యాక్టర్ పవన్ కల్యాణ్‌కాంపౌండ్ నుంచి సినిమా వస్తుందంటే అంచనాలు ఏ స్థాయిలో ఉంటాయో తెలిసిందే. ఈ స్టార్ హీరో టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం హరిహరవీరమల్లు జ్యోతికృష్ణ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ మూవీ రెండు పార్టులుగా వస్తుంది.

హరిహరవీరమల్లు పార్ట్ 1 మార్చి 28న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మ్యూజిక్ ప్రమోషన్స్‌లో భాగంగా మేకర్స్ ఫస్ట్ సింగిల్ వినాలి.. వీరమల్లు మాట వినాలి ఫుల్ లిరికల్ వీడియో సాంగ్ లాంచ్ చేయగా మంచి స్పందన వస్తోంది. ముందుగా చెప్పిన ప్రకారం మేకర్స్ పవన్ కల్యాణ్ పాడిన ఈ పాటకు సంబంధించిన బీటీఎస్ వీడియోను షేర్ చేశారు.

పవన్ కల్యాణ్ స్టూడియోలో వీరమల్లుగా విల్లు ఎక్కుపెడుతూ.. మరోవైపు డప్పు వాయిస్తూ ఏం



గుల్పామ్ ఏం గురాయించి చూస్తున్నవ్ భయపెట్టనీకా..? ఓహెూ చాలా మందిని చూసినాంలే బిడ్డా. హే మునిమాణిక్యం చూసినవా.. గురాయించి చూస్తుండు బేటా.. మన లెక్క తెల్వదు.. వినాలి.. వీరమల్లు మాట చెబితే వినాలి.. అంటూ తెలంగాణ యాసలో పాడుతున్న పాట సినిమాకే హైలెట్‌గా నిలుస్తుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.హరిహరవీరమల్లులో ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీలో బాలీవుడ్ యాక్టర్, దర్శక నిర్మాత అనుపమ్ ఖేర్, అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ మూవీని ఏఎం రత్నం సమర్పణలో మేఘ సూర్య ప్రొడక్షన్ నిర్మిస్తున్నారు.

# వారి ఫొటోలు తీయొద్దు.. సైఫ్‌పై దాడి వేళ మీడియాకు కరీనా కీలక విజ్ఞప్తి

బాలీవుడ్ స్టార్ నటుడు సైఫ్ అలీ ఖాన్ పై దాడి ఘటన నేపథ్యంలో మీడియాకు సైఫ్ భార్య, స్టార్ నటి కరీనా కపూర్ కీలక విజ్ఞప్తి చేశారు. తమ పిల్లల ఫొటోలు, వీడియోలు తీయొద్దంటూ ఫొటో గ్రాఫర్లను కోరారు. కరీనా కపూర్ పీఆర్ టీమ్ మంగళవారం ముంబైలో ఫొటోగ్రాఫర్లతో సమావేశమయ్యారు.సైఫ్ కరీనా కపూర్ పిల్లలు తైమూర్ అలీ ఖాన్ జహంగీర్ (జెహ్) అలీ ఖాన్ ఫొటోలను తీయొద్దని కోరారు. స్కూల్‌కు వెళ్తున్న సమయంలో, బర్త్‌డే వేడుకల్లో, క్రీడా కేంద్రాల్లో ఇలా ఎక్కడ కనిపించినా వారి ఫొటోలు తీయొద్దని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా కరీనా, సైఫ్ అలీ ఖాన్ ఫొటోల కోసం కూడా వారి ఇంటి ముందు గుమిగూడొద్దని కోరింది. ఏదైనా మూవీ ఫంక్షన్‌లలో వారి ఫొటోలను తీసుకోవచ్చని పీఆర్ టీమ్ సూచించింది.సైఫ్ అలీఖాన్‌పై ఈ నెల 16న దాడిన జరిగిన విషయం తెలిసిందే. బాంద్రాలోని నటుడి నివాసంలో చోరీకి వచ్చిన



దుండగుడు సైఫ్‌పై కత్తితో దాడి చేశాడు. ఈ దాడిలో సైఫ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో నటుడిని కుటుంబ సభ్యులు లీలావతి ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.

## కంటిన్యూ సూపర్‌హిట్స్ ఇచ్చినా నాకు మర్యాద దక్కడం లేదు: అనిల్ రావిపూడి

ఈ సంక్రాంతికి విడుదలైన 'సంక్రాంతికి వస్తున్నాం' ఎలాంటి ఘన విజయం సాధించిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. వెంకటేష్, ఐశ్వర్య రాజేష్, మీనాక్షి చౌదరి ముఖ్య తారలుగా నటించిన ఈ చిత్రం హిలేరియస్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా విజయం సాధించింది. సినిమా విడుదలై మూడో వారంలోకి ప్రవేశించిన ఈ చిత్రం వసూళ్లు ఏ మాత్రం తగ్గలేదు. ఇక ఈ చిత్రంతో దర్శకుడిగా అందరి ప్రశంసలు అందుకుంటున్నాడు దర్శకుడు అనిల్ రావిపూడి.'పటాస్' సినిమాతో దర్శకుడిగా ఇంట్రడ్యూస్ అయిన ఈ యువ దర్శకుడు ఆ తరువాత సాయి ధరమ్ తేజ్‌తో సుప్రీమ్, రవితేజతో రాజా ది గ్రేట్, వెంకీ, వరుణ్‌లతో ఎఫ్-2, మహేష్‌తో సరిలేరు నీకెవ్వరు, వెంకీతో ఎఫ్-3, బాలకృష్ణతో 'భగవంత్ కేసరి' చిత్రాలు తెరకెక్కించాడు. ఇప్పుడు తాజాగా వెంకటేష్‌తో సంక్రాంతికి వస్తున్నాం అయితే ఈ ఎనిమిది చిత్రాల్లో రెండు యావరేజ్ సినిమాలు కాగా మిగతా ఆరు సినిమాలు మంచి విజయాలు సాధించినవే. ముఖ్యంగా సంక్రాంతికి వస్తున్నాం చిత్రం బిగ్గెస్ట్ కమర్షియల్ హిట్‌గా కొత్త రికార్డులను క్రియేట్ చేస్తోంది. అయితే తను ఇంత సాధించిన తనకు తెలుగు సినీ పరిశ్రమలో సరైన రెస్పెక్ట్ లేదని క్రిటిక్స్ కూడా తనకు ఇవ్వాల్సినంత గౌరవం ఇవ్వట్లేదని చెబుతున్నాడు అనిల్ రావిపూడి.ఇటీవల ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తను తన అసంతృప్తిని



వ్యక్తపరిచాడు ఆయన మాట్లాడుతూ " ఎనిమిది సక్సెస్‌లు వచ్చినా నాకు తెలుగు సినీ పరిశ్రమలో,క్రిటిక్స్ దృష్టిలో సరైన గుర్తింపు లేదు. రావాల్సినంత రెస్పెక్ట్ రావడం లేదు. అది ఎందుకో నాకు తెలియదు. కానీ నాకు ప్రేక్షకులు అందించే ప్రేమే ముఖ్యం. వాళ్లు నా ప్రతి సినిమాను ఆదరిస్తున్నారు. అయితే నా విషయంలో సినీ విమర్శకుల తప్పు కూడా ఏమీ లేదు. వాళ్లకు నచ్చే సినిమాలు వేరుగా ఉంటాయి. మన సినిమాలు అందరికి నచ్చాలని నిబంధన ఏమీ లేదు. అయితే కొంత మంది దర్శకులకు చిన్న విషయంలో కూడా సోషల్ మీడియాలో పెద్ద ఎలివేషన్ ఇస్తుంటారు. కానీ నా విషయంలో ఇన్ని విజయాలు సాధించిన ఎందుకో రావాల్సిన గుర్తింపు కూడా రావడం లేదు. కానీ అందరికి చివరిగా ఆడియన్స్‌కు సినిమా నచ్చితేనే అది సక్సెస్. ఆడియన్స్ టిక్కెట్స్ కొనుక్కొని సినిమాకు వెళ్లడం కావాలి. ఆ విషయంలో నేను నూటికి నూరుశాతం సక్సెస్. సంక్రాంతికి వస్తున్నాం సినిమా విజయంతో ఆడియన్స్ నా పై మరో సారి తమ ప్రేమను చూపారు. నా సినిమాల పట్ల వాళ్ల అభిప్రాయాన్ని కుండ బద్దలు కొట్టి చెప్పారు. అయితే నా పట్ల ఉన్న కేర్‌లెస్ భావం ఇంతకు ముందుతో పోల్చితే ఇప్పుడు తగ్గింది. 'సంక్రాంతికి వస్తున్నాం' విజయంతో అది ఇంకా తగ్గిందని అనుకుంటున్నాను. ఫ్యూచర్‌లో నేను మరిన్ని గొప్ప విజయాలు అందించడానికి ప్రయత్నిస్తాను. సో. వాళ్లు అప్పుడైనా నా ప్రతిభను గుర్తించి రెస్పెక్ట్ ఇస్తారేమో చూడాలి' అంటూ తన మనసులోని ఆవేదనను అనిల్ రావిపూడి.


## మ్యూజిక్ డైరెక్టర్ కోటి కొత్త ఆల్బమ్.. కైలాష్ ఖేర్ వాయిస్‌తో అమ్మా నీ చరితం సాంగ్



మూడు దశాబ్దాలకుపైగా సినీ ప్రయాణంలో చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేశ్, పవన్ కల్యాణ్‌తోపాటు చాలా మంది హీరోలకు సూపర్ హిట్ ఆల్బమ్స్ అందించాడు మ్యూజిక్ డైరెక్టర్ కోటి ఈ సీనియర్ కంపోజర్ 2022లో వచ్చిన సెహరి, పగ పగ పగ సినిమాలతో నటుడిగా కూడా మారాడని తెలిసిందే. తాజాగా కోటి శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిపై వాసవి సాక్షాత్కరం ఆల్బమ్‌ను రూపొందించాడు .ఈ ఆల్బమ్ నుంచి పాపులర్ సింగర్ కైలాష్ ఖేర్ పాడిన అమ్మా నీ చరితం వీడియో సాంగ్‌ను లాంచ్ చేయగా..

ఈ పాటకు మంచి స్పందన వస్తోంది. వాసవి సాక్షాత్కారం ఆల్బమ్‌పై పనిచేసే అవకాశం లభించడం తన అదృష్టంగా భావిస్తున్నానని కోటి అన్నాడు. ఈ ఆల్బమ్ కోసం మేము ఆరు నెలలు కష్టపడ్డాము. ప్రతి పాటను భక్తితో చాలా జాగ్రత్తగా రూపొందించాన్నాడు కోటి . వేదం షణ్ముక శర్మ రాసిన ఈ పాటను కోటి-కైలాష్ ఖేర్ పాడారు.

## శివ కార్తికేయన్ 'పరాశక్తి' టైటిల్ టీజర్ రిలీజ్




మరో కొత్త చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఆకాశం నీ హద్దురా లాంటి సూపర్ హిట్ అందుకున్న తెలుగు దర్శకురాలు సుధా కొంగం తన తదుపరి చిత్రం శివ కార్తికేయన్‌తో చేస్తున్న విషయం తెలిసిందే. రెడ్ జెయింట్, డాన్ పిక్చర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రంలో జయం రవి విలన్‌గా నటిస్తుండగా.. శ్రీలీల, అథర్వ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి మేకర్స్ తాజాగా టైటిల్ అనౌన్స్‌మెంట్ టీజర్‌ను వదిలారు.ఈ సినిమాకు దివంగత నటుడు శివాజీ గణేషన్ నటించిన బ్లాక్ బస్టర్ చిత్రం పరాశక్తి అనే టైటిల్‌ను పెట్టినట్లు చిత్రబృందం ప్రకటించింది. ఇక టీజర్ చూస్తే.. 1960, 70ల కాలేజీ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా రాబోతున్నట్లు తెలుస్తుంది. శివకార్తికేయన్ ఇందులో స్టూడెంట్ లీడర్‌గా కనిపించబోతున్నాడు. సైన్యమై కదలిరా.. పెను సైన్యమై కదలిరా అంటూ శివ కార్తికేయన్ టీజర్‌లో చెప్పిన డైలాగ్ ప్రస్తుతం వైరల్‌గా మారింది. ఈ సినిమాకు జీవీ ప్రకాశ్ సంగీతం అందిస్తున్నాడు.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656